


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఫిబ్రవరి 23, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## భువనగిరి ఎంపీ అభ్యర్థిగా



# చామలకే ఛాన్స్

- వెంకన్న, రాజన్న ఆశీస్సులతో ఈసారి టికెట్ నాదే అంటున్న చామల
- పార్టీ కోసం నేను ఎంత పని చేశానో ముఖ్యమంత్రి కి తెలుసు
- గత 20 ఏళ్లుగా పార్టీ కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్నాను
- భువనగిరి కోటపై కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానంటున్న

టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి



( వార్త మిర్రర్ ప్రత్యేక ప్రతినిధి )

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్ రెడ్డికే ఈసారి ఛాన్స్ దక్కనుందా? అంటే ఆ పార్టీ వర్గాలు అవుననే అంటున్నాయి. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా ఏర్పడిన భువనగిరి పార్లమెంట్ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పటివరకు కోమటిరెడ్డి సోదరులు ప్రాతినిధ్యం వహించారు. అయితే, కోమటిరెడ్డి సోదరులు ఇద్దరు ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి శాసనసభ్యులుగా ఎన్నికైన విషయం తెలిసిందే . భువనగిరి పార్లమెంట్ తాజా మాజీ ఎంపీ అయినా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ అసెంబ్లీ నుంచి విజయం సాధించిన రేవంత్ రెడ్డి క్యాబినెట్లో కీలక మంత్రిగా వ్యవహరిస్తున్నారు. మునుగోడు నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా రెండవసారి విజయం సాధించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కూడా క్యాబినెట్ విస్తరణలో మంత్రి పదవి దక్కే అవకాశాలు ఉన్న నేపథ్యంలో, ఈసారి కొత్త అభ్యర్థిని బరిలోకి దించాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వం భావిస్తోంది. గత 20 సంవత్సరాలుగా పార్టీలో వివిధ స్థాయిలో పనిచేసే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం చేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఈసారి ఛాన్స్ దక్కే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గం ఎస్సీ రిజర్వుడు కావడంతో చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఇప్పటివరకు పోటీ చేసే అవకాశం

(మిగతా 2వ పేజీలో)



## రెండేళ్లలోగా పూర్తి చేయాలి

### ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టలపై అధికారులకు మంత్రి ఉత్తమ్ ఆదేశం

హైదరాబాద్, వార్త మిర్రర్ : శ్రీశైలం ఎడమ గట్టు కాల్వ (ఎస్ఎల్బీసీ), డిండి ప్రాజెక్టుల పనులను సత్వరంగా పునరుద్ధరించి, రెండేళ్లలోగా పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్కుమార్రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కానీ తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుగా తీసుకుందని స్పష్టం చేశారు. యుద్ధప్రాతిపదికన పనులు జరగాలని, ప్రభుత్వం అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు. నల్లగొండ జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డితో కలసి గురువారం సచివాలయంలో ఆయన ఎస్ఎల్బీసీ, డిండి ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుకు సంబంధించి 44 కిలోమీటర్ల సొరంగ మార్గం పనుల్లో 9 కిలోమీటర్ల మేర తవ్వకం జరగాల్సి ఉందని, రెండు వైపులా నుంచి సొరంగం తవ్వకాల పనులు నిర్వహించాలని ఉత్తమ్ ఆదేశించారు. రెండేళ్లలో ఈ పనులు పూర్తి చేస్తామని నిర్మాణ సంస్థలు అంటున్నాయని, ఆ మేరకు గడువు పెట్టుకుని పనులు చేయాలని సూచించారు. సమస్యలను పరిష్కరించడం, పనులను వేగిరం చేయడానికి అధికారులతో కమిటీ వేయాలని ఆయన నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జాను కోరారు. అలాగే 95% పూర్తయిన డిండి ప్రాజెక్టుతో పాటు పెండ్లి పాకాల జలాశయం పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. భూసేకరణకు రూ.90 కోట్లు కేటాయిస్తామని చెప్పారు. కొత్త ఆయకట్టుకు నీరిచ్చే పనులను సత్వరం పూర్తి చేయాలన్నారు. సమీక్షలో ఎమ్మెల్యేలు రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్, జైవీర్ రెడ్డి, బి.లక్ష్మారెడ్డి, వేముల వీరేశం, ఈఎన్సీ(జనరల్) జి.అనిల్కుమార్ పాల్గొన్నారు. పెరుగుతున్న విద్యుత్ అవసరాలను తీర్చేందుకు రాష్ట్రంలోని జలాశయాలపై ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. ఈ మేరకు 1000 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డితో కలిసి గురువారం రాత్రి ఆయన సచివాలయంలో సింగరేణి సంస్థ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్ల వల్ల మత్స్య సంపదకు ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని భట్టివిక్రమార్క సూచించారు. ఈ ప్రాజెక్టుల నిర్మాణానికి నీటిపారుదల శాఖ ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని ఆ శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డి తెలిపారు. సింగరేణి సంస్థ ఇన్చార్జి సీఎండీ బలరామ్ తదితరులు పాల్గొన్నారు.



## మేడారంలో కీలక ఘట్టం ఆవిష్కరణ.. గద్దెపైకి సమ్మక్క

ములుగు, వార్త మిర్రర్ : ఆసియాలో అతిపెద్ద గిరిజన పండుగ.. తెలంగాణ కుంభమేళాగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతర బుధవారం ప్రారంభమైంది. వనదేవతల్ని దర్శించుకునేందుకు భక్తులు మొదటిరోజు తండోపతండాలుగా తరలి వచ్చారు. రెండో రోజైన ఇవాళ.. మేడారంలో కీలక ఘట్టం ప్రారంభమైంది. సమ్మక్క తల్లి ఇవాళ గద్దెపై కొలువు దీరింది. సమ్మక్కను ప్రధాని పూజారి

(మిగతా 2వ పేజీలో)

## ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన దేశాధినేతగా మోదీ

2లో




## షర్మిలను అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు..



2లో

# మెట్రో రెండోదశకు జైకా నిధులు!

హైదరాబాద్, వార్త మిర్రర్ : మెట్రో రెండో దశ ప్రాజెక్టు, మూసీ ప్రక్షాళనకు నిధుల సేకరణపై ప్రభుత్వం దృష్టి సారించింది. గురువారం మెట్రో రైల్ విస్తరణ, మూసీనది పరీవాహక ప్రాంత అభివృద్ధికి తక్కువ వడ్డీకి రుణాలు, వివిధ విభాగాల్లో పెట్టుబడులపై ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (జైకా) ఇండియా చీఫ్ రిప్రజెంటేటివ్ సైటో మిత్సునోరితో చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ఉపము ఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్కుమార్రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, వివిధ విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రస్తుత అంచనాల మేరకు 70 కిలోమీటర్ల మేర నిర్మించనున్న మెట్రో రెండో దశకు అయ్యే రూ.18,900 కోట్ల వ్య యంలో సుమారు రూ.9,000 కోట్ల వరకు జైకా నుంచి, ఇతర సంస్థల నుంచి రుణాల రూపంలో సేకరించే అవకాశముంది. మెట్రో నిర్మాణ ఒప్పందం మేరకు కేంద్రం 20 శాతం నిధులు భరించాలి. మిగతా మొత్తాన్ని రుణాల రూపంలో సేకరిస్తారు. ప్రస్తుతం జైకా మాత్రమే అతి తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ఆ సంస్థపైనే ఆశలు పెట్టుకుంది. మెట్రోతో పాటు, మూసీ ప్రక్షాళన, అభివృద్ధికి కూడా జైకా నిధులే కీలకం కానున్నాయి. 'ఆ సంస్థ ప్రతినిధులతో జరిపిన చర్చలు ఫలప్ర దంగా ముగిశాయి. ఆశించిన స్థాయిలోనే రుణాలు లభిస్తాయని భావిస్తున్నాం.'అని ఒక అధికారి అభిప్రాయపడ్డారు.







# పేరుకే గట్టుప్పల్ మండలం

- ఇప్పటి వరకు ఉన్న మాజీ సర్పంచ్‌కి కార్యదర్శి కి ఏదైనా సమన్వయ లోపమా?
- గ్రామ కార్యదర్శి ఇప్పటి వరకు ఉన్న సర్పంచ్ నిర్లక్ష్యం వల్ల ఇప్పటికి అభివృద్ధి కి నోచుకోని గట్టుప్పల్
- కాంట్రాక్ట్ పనులకు ముందుండి అభివృద్ధి పనుల దగ్గర వెనుకంజా

# ఇప్పటికి అభివృద్ధికి నోచుకోలేదు..!







**గట్టుప్పల్ ,ఫిబ్రవరి 22,( వార్త మిర్రర్ )**

తెలంగాణ రాష్టం ఏర్పడిన తర్వాత కొత్తగా ఏర్పాటు అయినా మండలాల్లో గట్టుప్పల్ మండలం ఒక్కటి, ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటి వరకు అభివృద్ధి కి నోచుకోలేదు, మీదికే అంగు అర్బటాలు లోపల చూస్తే ఏమి లేదు, గ్రామంలో పారిశుద్ధ పని, హరితహారం, పల్లెపకృతి వనం,ఊర్లో రోడ్లు ఇలా చెప్పుకుంటూ పోతే ఊరు మొత్తం సమస్యలే, ఇవ్వన్నీ చూస్తేనే గ్రామానికి ఇన్ని రోజులు సర్పంచ్, కార్యదర్శి ఉన్నాడా లేడా అని చాలా మంది అంటున్నారు, ఇప్పుడున్న గ్రామ కార్యదర్శి గట్టుప్పల్ గ్రామ ప్రజల సమస్యల గురించి పత్రిక ప్రకటనలో ఎన్ని కథనలు రాసిన పట్టించుకోవడం లేదు, అతను గ్రామన్ని అభివృద్ధి చేసే కార్యక్రమం లో ముందు ఉండవలసిన వ్యక్తి అయిఉండి, ఇంత వరకు ఎక్కడ అతని పని గ్రామంలో కనిపించడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు, ఊర్లో ఉన్న పల్లె పకృతి వనాలు హరిత నిలయాలు పచ్చదనం పెంచడంతో పాటు ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కోసం గత ప్రభుత్వం గ్రామానికో పల్లె పకృతి వనం ఏర్పాటు చేసింది,దానిని కాపాడి అభివృద్ధి చేసి పకృతి నీ కాపాడాల్సిన వాళ్లే నిర్లక్ష్యంగా వ్యవహారిస్తున్నారు,పల్లె పకృతి వనంలో చెత్త డంపింగ్ కంటే హీనంగా తయారయింది,పందులు నివాసం అయి మంచి చెట్ల కంటే పిచ్చి చెట్లు ఎక్కువ ఉన్నాయని అన్నారు ,కేంద్రం నుండి రాష్టం నుండి నిధులు, పోయిన ప్రభుత్వంమే కానీ ఇప్పుడు ఉన్న ప్రభుత్వమే కానీ గ్రామాల అభివృద్ధి కోసం చాలా నిధులు కేటాయిస్తున్నారు, దానిని కొంత మంది దుర్వినియోగం చేస్తున్నారని, గట్టుప్పల్ లో రోడ్లు వేసి కొన్ని నెలలు కాకముందే మున్నలా ముచ్చటలా పగిలి పోయాయి, నాణ్యత లేని సీసీ వేసి కింది స్థాయి అధికారి నుండి పై స్థాయి అధికారి వరకు చేతులు కలిపి తప్పుడు సమాచారం ఇచ్చి జేబులు నింపుకొని అక్రమాలకు చేతులు కలుపుతున్నారు, ఇప్పటికైనా గట్టుప్పల్ గ్రామం పైన అధికారులు శ్రద్ద పెట్టి అభివృద్ధి చేయాలనీ గ్రామంలోని ప్రజలు ఆరోపిస్తున్నారు.







# అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలలో కాంస్యం పతకం సాధించిన అంబోజు అనిల్ కుమార్

యాదాద్రి భువనగిరి, ఫిబ్రవరి 22( వార్త మిర్రర్ ): యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ మండల మొరిపిరాల గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ థాయిలాండ్ దేశంలో ఈనెల 22 నుంచి 25 వరకు జరుగుతున్న 28వ ఏషియన్ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్షిప్ -2024( ఏఎంఏ) అంతర్జాతీయ అథ్లెటిక్స్ పోటీలలో హెడ్ కానిస్టేబుల్ అంబోజు అనిల్ కుమార్ 800 మీటర్లు పరుగుపందంలో కాంస్యం పతకం సాధించాడు. తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుక వస్తున్న రజక ముద్దుబిడ్డ అనిల్ కు రాష్ట్ర ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.




## ఎక్సలెంట్ బాషా హై స్కూల్ లో

# ఘనంగా ఫేరెవెల్ డే వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 22,(వార్త మిర్రర్): పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ నందు గల ఎక్సలెంట్ బాషా హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన ఫెరెవెల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా ఎక్సెలెంట్ స్కూల్ అఫ్ గ్రూప్ అఫ్ చైర్మన్ ఎండీ ఖాదర్ హాజరవగా తొమ్మిదివ తరగతి, పదవ తరగతి విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షల సమయం చాలా దగ్గరలో ఉన్నాయి, కాబట్టి విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు, తల్లి దండ్రులకు మంచి పేరు ప్రఖ్యతలు తేవాలని, ఉపాధ్యాయుల సలహాలు, సూచనలను సద్వినియోగం చేసుకోని విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని ఆయన అన్నారు. గత సంవత్సరం లో పదవ తరగతి విద్యార్థులు గణితం లో 10 జిపిఏ పాయింట్స్ సాధించడం చాలా గొప్ప విషయం అన్నారు. ఎక్సెలెంట్ స్కూల్ గ్రూప్ అఫ్ కరెస్పాండంట్ ఎండీ యూసుఫ్ షరీఫ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణ అలవర్చుకోవాలని, ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారని తెలిపారు. విద్యార్థి దశ నుంచే కష్టపడి చదవడం అలవాటు చేసుకోవాలని 20 సంలు కష్టపడి చదివితే తరువాత 40 సంలు సుఖం గా జీవించొచ్చు అని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు వచ్చిన అతిథులను ఆకట్టుకున్నాయి. అమ్మాయిలు, అబ్బాయిలు పోటీ పడి నృత్యాలు చేసి అలరించారు.. ఈ కార్యక్రమంలో ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, ఎక్సెలెంట్ గ్రూప్ అఫ్ స్కూల్స్ కరస్పాండెంట్ ఎండీ ఖాదర్, డైరెక్టర్స్ ఎండీ ఎండీ యాకుబ్ షరీఫ్, ఎండీ ఖాన్, ముక్కు నర్సారెడ్డి, బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రైల్వే క్వార్టర్స్ లో చోరి



మిర్యాలగూడ, ఫిబ్రవరి :-( వార్త మిర్రర్) మిర్యాలగూడ రూరల్ పోలీస్ సస్టేషన్ పరిధిలోని రైల్వే స్టాఫ్ క్వార్టర్స్ లోని 50/1ఇంట్లో దొంగలు పడి సుమారు 16 గ్రాముల బంగారు నగలను చోరికి గురయ్యాయి. సర్పక్ దీపక్ జేయదో అనే రైల్వే ఉద్యోగి ఇంట్లో దొంగలు పడి బీరువాలోని 16 గ్రాముల బంగారు నగలను దొంగలించారని రూరల్ పోలీసులు తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.




## బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్వే నంబర్ 119 భూ కబ్జాదారుల జాతర

( వార్త మిర్రర్ ) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం కాంసెన్సీ బాలాపూర్ మండల్ బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కార్పొరేటర్ల భూకబ్జాల జాతర బడంగ్పేట్ సర్వేనెంబర్ 119 లో ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన కార్పొరేటర్లు ప్రభుత్వ స్థలంలో ప్రవేట్ బిల్డర్లు అక్రమ కన్స్ట్రక్షన్స్ చేస్తూ 60 నుండి 70 లక్షల రూపాయల చొప్పున అమ్ముతున్నారు బడంగ్పేట్ కొంత మంది కార్పొరేటర్లు ఇందులో వాటాదారులుగా తెలుస్తుంది ఈ సర్వే నంబర్ 119 లో కొన్ని సంఘాలు కలిసి ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఎన్నోసార్లు కలెక్టర్ కి మరియు ఆర్డిఓ కి బాలాపూర్ మండల్ అధికారికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా కూడా చూడనట్టుగా వదిలేస్తున్నారు అంటున్నా సంఘ నాయకులు ప్రభుత్వ స్థలాన్ని కాపాడాల్సిన స్థానిక కార్పొరేటర్లు వాళ్లే భూకబ్జాదారులుగా మారుతున్నారు ఈ ప్రభుత్వ స్థలంలో అమ్ముతున్న డబ్బుతో వచ్చే మళ్లీ కార్పొరేటర్ గా పోటీ చేయాలని తహతహలాడుతున్న బడంగ్పేట్ కార్పొరేటర్లు కలెక్టర్ ఆదేశాలని కూడా ధిక్కరిస్తున్న బాలాపూర్ రెవెన్యూ మరియు బడంగ్పేట్ మున్సిపల్ అధికారులు



## షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం 2024 వ డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ

( వార్త మిర్రర్ ) హైదరాబాద్ లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్ నందు షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుదర్శన్ బాబు ఆధ్వర్యంలో 2024 డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకట్ స్వామి మరియు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఈ డైరీ ఆవిష్కర కార్యక్రమంలో పాల్గొన్నారు, ఆ తరువాత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మన బాబాసాహెబ్ అంబేద్కర్ భవన్ ను నేను పూర్తి పనులు నేను చేస్తానని షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం వారికి హామీ ఇచ్చారు ఆయన చెప్పిన మాటలకు సంఘ నాయకులందరూ ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షుడు రాగాలా నాగేశ్వరరావు రాష్ట్ర అధ్యక్షుడు డి సుదర్శన్ బాబు,జాతీయ ముఖ్యప్రధాన కార్యదర్శి ఎస్. నర్సింహా రావు, రాష్ట్ర కార్యదర్శి దాసరి రవీందర్, రుద్రారం శంకర్, కె. వినోద్ కుమార్, ఏపీ అధ్యక్షులు చెన్నకేశవ రావు,జాతీయ మహిళా అధ్యక్షురాలు జి. ఎస్. వీణ, కృష్ణవేణి, గుంటి విజయ్ బాబులు సంఘం మహేష్ పాల్గొన్నారు



## డిప్యూటీ సీఎం ని కలిసి ఎస్సీ అంశంపై మెమోరండం అందజేసిన రాష్ట్ర కమిటీ

### తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

### అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని విజ్ఞప్తి చేసిన గోపి రజక

హైదరాబాద్, ఫిబ్రవరి 22 (వార్త మిర్రర్) : హైదరాబాద్ సెక్రటేరియట్ లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ని మర్యాద పూర్వకంగా కలిసి మెమోరండం అందజేసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర కోశాధికారి ఓరుగంటి వెంకటయ్య, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు జలనీల నాగన్న.దేశ మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ధోబీల జీవన విధానాన్ని అర్థం చేసుకొని 56/1984 ఆర్డినెన్స్ జారీ చేసి దేశంలోని ధోబీలు ఎస్సీలో చేరవచ్చు అనే ఆర్డినెన్స్ తీసుకురాగా 17 రాష్ట్రాలు ఎస్సీలో చేరాయని గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ లాగా ఆలోచించి రజక కులస్తులకు న్యాయం చేయాలని కోరారు. కోడంగల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యేగా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు 26-12-2016 అసెంబ్లీలో మాట్లాడుతూ రజక కులస్తులను తక్షణమే ఎస్సీలో చేర్చాలని అందుకోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని మదుసూదన చారి స్పీకర్ ద్వారా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు కి సూచించారు. నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారు కావున వారన్న మాట ప్రకారం రజకులకు న్యాయం చేసేవిధంగ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించే విధంగా తమరు చొరవ తీసుకోవాలని గోపి రజక కోరారు.

## దుప్పెల్లి గ్రామానికి చెందిన వల్లపు రామలింగయ్య కనబడుటలేదు



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 22యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దుప్పల్లి గ్రామానికి చెందిన వల్లపు రామలింగయ్య భార్యతో గొడవపడి ఇంటి నుంచి వెళ్లిపోయాడు.తేదీ 19 ఫిబ్రవరి 2024 సోమవారం ఉదయం తొమ్మిది గంటలకి రామలింగయ్య భార్య లింగమ్మ మేకలను మేపడానికి వెళ్లి తిరిగి రాత్రి 7:00 ఇంటికి వచ్చేసరికి తన భర్త రామలింగయ్య కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. బంధువులను అడిగి తెలుసుకున్నారు. ఆచూకీలభించకపోవడంతో గురువారం మధ్యాహ్నం12 గంటలకి స్థానిక వలిగొండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. భార్య లింగమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని వలిగొండ ఎస్సై డి మహేందర్ లాల్ తెలిపారు.



## అమరజీవి కామ్రేడ్ కందాల రంగారెడ్డి 39 వ వర్ధంతి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 22 చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో స్తూపానికి పుష్పగుచ్చాలతో నివాళులు అర్పించిన అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు మాట్లాడుతూ గత 39 సంవత్సరాల క్రితం ఎర్రజెండా ముద్దుబిడ్డ కందాల రంగారెడ్డి కాంగ్రెస్ గుండాలు హతమార్చారని ఎక్కడ కూడా పార్టీ శ్రేణులు బెదరకుండా రంగారెడ్డి వారసత్వంతో నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పట్ల నిక్కచ్చిగా పోరాడేది సిపిఎం పార్టీ అని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా పార్టీ అభివృద్ధి కోసం మొక్కవని దీక్షతో ఈ మండలంలో సిపిఎం పార్టీ ముందుకు వెళుతుందని అన్నారు. నేటి కార్పొరేట్ రాజకీయాలలో పుట్టకో పార్టీ మారే కాలంలో ప్రజా సమస్యల కోసం నిక్కచ్చిగా నిలబడేది కమ్యూనిస్టులని అన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం షరతులు లేకుండా 6 గారంటీలను అమలు చేయాలని అన్నారు.వచ్చేది వేసవికాలం కాబట్టి ప్రజలకు నీటి ఎద్దడి సమస్య రాకుండా తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికను రూపొందించాలని అన్నారు. అనంతరం పార్టీ శ్రేణులు అందరూ కూడా కందల రంగారెడ్డి గారి స్థూపానికి నివాళులు అర్పించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు నరసింహ, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, రాగిరి కిష్టయ్య, బొజ్జ బాలయ్య, తడక మోహన్, గోశిక స్వామి,మండల కమిటీ సభ్యులు పల్లె మధుకృష్ణ, ఆదిమూలం నందీశ్వర్, బత్తుల దాసు,కొండే శ్రీశైలం, బోయ యాదయ్య, ఉష్కాగుల శీను, రెడ్డిబావి మాజీ సర్పంచ్ భీమిడి ప్రభాకర్ రెడ్డి, కందాల రవీందర్ రెడ్డి, చిరిక అలివేలు, సుఖ ముత్తమ్మ, రత్నం శ్రీకాంత్, ఎస్.కె మదర్ తదితరులు పాల్గొన్నారు..



## శివ స్వాములకు అన్నదానం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 22చౌటుప్పల మున్సిపాలిటీ పరిధిలోని వలిగొండ రోడ్డులో నూతన శివాలయంలో బొప్పన్న రామ్మోహన్రావు సుమలత ధనుష్ కుమార్ ధ్రువ విజయలక్ష్మి కంచర్ల నాగమణి వెంకటేశా శివదీక్ష స్వాములకు అన్నదాన నిర్వహించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ శివదీక్ష స్వాములకు అన్నదానం చేయటం మాకు పూర్వజన్మ సంస్కృతంగా భావిస్తున్నామని అన్నారు.ఆ పరమశివుడు మా అమ్మలనే గాని మా కుటుంబాలను గాని చల్లగా చూడాలని ఆ పరమశివుని వేడుకుంటున్నాము. కార్యక్రమంలో గురు స్వాములు ఆదిమూలం శంకర్, జూలు శంకరయ్య,కుక్కల నరసింహ, దొనకొండ రాజు,అంకం నరసింహ, శంకర్,నాయక్,అశోక్,శివ,విగ్నేష్, శ్రీను,అర్చకులు సంతోష్ కుమార్, సేవకురాలు లక్ష్మమ్మ మాత,శివ స్వాములు పాల్గొన్నారు..



## ఏజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 22యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణ కేంద్రంలో నీ అంబేద్కర్ నగర్ కాలనీలో ఇటీవల పోలేపాక మల్లేశం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈవిషయం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి తక్షణమే సాయం కింద వారి కుటుంబ సభ్యులైన వారి అక్క సుశీల తమ్ముడు ప్రకాష్ లకు ఏజేఆర్ ఫౌండేషన్ ఎలిమినేటి జంగారెడ్డిసహకారంతో5,000/వేల రూపాయలు ఆర్థిక సహాయంఅందజేశారు.ఈ కార్యక్రమంలో పోలేపాక బిక్షపతి ఎల్లంకి నాగరాజు గ్రామ ప్రజలు,ఏజేఆర్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఆంజనేయ స్వామి ప్రతిష్ట లో శ్రీనివాస్ యాదవ్

ఆమంగల్ వార్త మిర్రర్ పాతకోట తండా గ్రామపంచాయతీ లో ప్రసన్న ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మరియు గజస్తంభ ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది. ఈ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి తన వంతుగా ఆలయ అభివృద్ధి కి 17,000 పదిహేడు వేల రూపాయలు నగదును అందజేసిన కల్వకుర్తి నియోజకవర్గ బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సీఎల్ శ్రీనివాస్ యాదవ్ అనంతరం గ్రామస్తులు శ్రీనివాస్ యాదవ్ ని శాలువాతో సన్మానించడం జరిగింది. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆంజనేయస్వామి ఉండడం వల్ల ఆ గ్రామానికి ఇలాంటి దుష్టశక్తులు రాకుండా గ్రామాన్ని కాపాడుతున్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. స్వామివారి దయతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నాను. అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలివేలు జీర్య నాయక్, తౌర్య నాయక్,శ్రీను నాయక్,గోపి నాయక్,రమేష్ నాయక్, గోపాల్ నాయక్,మల్లేష్ నాయక్ గ్రామ నాయకులు యువకులు గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## జెఎన్ టీయూహెచ్ కూకట్ పల్లి క్యాంపస్ లో ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కార్తి పైన ఎబీవిపి నాయకుల భౌతిక దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో దిష్టిబొమ్మ దహనం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 22.. ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కార్తి పై కూకట్ పల్లి జేఎన్టీయూ హెచ్ లో జరిగిన దాడికి నిరసనగా గురువారం ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ, ఇతర లెఫ్ట్ పార్టీల ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు ఎస్ఎఫ్ఐ కార్యదర్శి రవి నాయక్, ఏఐఎస్ఎఫ్ కార్యదర్శి నెల్లి సత్య, పిడిఎస్యు అధ్యక్షులు సుమంత్, ఎన్ఎస్యుఐ ఓయు అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ జెఎన్టీయుహెచ్ క్యాంపస్ లో ప్రజాస్వామ్య,శాంతియుత పద్ధతిలో ఎస్ఎఫ్ఐ మహాసభను నిర్వహిస్తున్న క్రమంలో అలానే విద్యార్థుల సమస్యలు తెలుకోవడానికి ఎస్ఎఫ్ఐ బృందం వెళ్ళింది. విద్యార్థులతో మాట్లాడి వస్తున్న సందర్భంలో ఎస్ఎఫ్ఐ నాయకులతో ఎబివిపి నాయకులు దిలీప్ మరియు కోంతమంది ఘర్షణకు దిగారని ఆరోపించారు.రు. ఈ సందర్భంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కార్తీక్ పై బూతులు తిడుతూ12 మంది ఎబివిపి నాయకులు భౌతిక దాడిచేసి చోక్కా చించి గాయపరిచారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని రవి పేర్కొన్నారు. గతకాలంగా జెఎన్టీయుహెచ్ లో ఎబివిపి ఆరాచకాలకు పాల్పడుతుందని విద్యార్థుల సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ పై ఓర్వలేక దాడులు చేస్తోందన్నారు. గతంలో సంగారెడ్డి, కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలో దాడులు పాల్పడ్డారు.విద్యార్థులలో నికరంగా పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ ఎదుగుదల ఓర్వలేక భౌతికంగా దాడులు చేస్తున్నారు. నిజంగా ఎబివిపి సంఘానికి చిత్తశుద్ధి ఉంటే విద్యార్థులు సమస్యలపై పోరాడాలని భౌతికంగా దాడులు చేస్తే సహించమని తెలిపారు. ఇలాంటి భౌతిక దాడులు పిచ్చి మతోన్మాద సాంస్కృతినీ పునర్వృత్తం చేస్తే దాడికి ప్రతి దాడి చేస్తాము తగిన మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయికిరణ్, కృష్ణ, శ్రీకాంత్, సందీప్,హుస్సేన్, లెనిన్, మన్సూర్, ఏఐఎస్ఎఫ్ ఉదయ్ కుమార్,అశ్వంన్, రాజ్ కుమార్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బేగంపేట గ్రామంలో ఇటీవల దుబాయ్ లో చిలుముల కొమురయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను గురువారం రోజున పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అద్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, మాజీ సర్పంచ్ చింతల పల్లి సంజీవ రెడ్డి, మాజీ ఎంపిటిసి బర్ల ఇస్తారి, బెజ్జంకి పోచయ్య, శంకర్ జనగం కుమార్, బెజ్జంకి సతీష్,రాజేందర్ పాల్గొన్నారు.

## డీ ఐ ఈ ఓ కి వినతిపత్రం అందజేత

### విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న కళాశాలలపై చర్య తీసుకోవాలి మోడీ రాందేవ్



వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి విద్యార్థులను పరీక్షల టైంలో ఫీజుల పేరుతో హాల్ టికెట్లు ఇవ్వకుండావిద్యార్థులను వేధిస్తున్న కళాశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ ఆఫీసర్ డీ ఐ ఈ ఓ రమణి మేడంకి వినతిపత్రం అందజేసిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీ రాందేవ్ యాదవ్,వారు మాట్లాడుతూ విద్యార్థులను పరీక్షల టైంలో చదువుకోనివ్వకుండా ఫీజుల పేరుతో విద్యార్థుల రక్తం తాగుతున్న ప్రైవేట్ కాలేజీల యజమాన్యలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. రమణి మేడం మాట్లాడుతూ విద్యార్థులను వేధిస్తున్న కాలేజీలపై చర్యలు తీసుకుంటాం హాల్ టికెట్ ఇవ్వకుంటే మా ఆఫీసులో వాళ్ళ ఇంటి పేరు చెప్తే మేమే విద్యార్థులకు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసి ఇస్తాం టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేస్తామని చెప్పడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,రెడ్డి,వెంకటేష్, నవీన్, చేనేత, తదితరులు పాల్గొన్నారు.




## పదవి విరమణ పొందనున్న అధికారికి సన్మానం

మందమర్రి ఫిబ్రవరి 22: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణిలో కార్పొరేట్ సర్వే జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ, ఈనెల చివరన పదవీ విరమణ పొందబోతున్న పివిస్కె రవి గురువారం ఏరియాను సందర్శించిన సందర్భంగా, ఏరియా జిఎం కార్యాలయంలో జిఎం కార్యాలయ అధికారులు,సర్వే అధికారులు ఆయనకు పుష్పాగుచ్చం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి,జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ,కార్పొరేట్ సర్వే జిఎం గా పివిస్కె రవి సింగరేణికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు,ఐఈడి డిజిఎం రాజన్న,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఎఫ్ అండ్ ఏ డిజిఎం ఆర్వీఎస్ఆర్కే ప్రసాద్,ఏరియా సర్వే అధికారి ఉజ్వల్ బందోపాధ్యాయ,జిఎం కార్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన వెన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 22

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా 22, మందికి కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నికలలో ఇచ్చిన హామీల ప్రకారం నాలుగు గ్యారంటీల పథకాలను అమలు చేయడం జరిగినది. ఉచిత బస్సు సౌకర్యం,వైద్య సాయం కోసం 10,లక్షల రూపాయలు, మరో రెండు గ్యారంటీలు 200,యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు,500 రూపాయలకు గ్యాస్ అందజేయనున్నది కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో జరిగినది అన్నారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హయాంలో ఇంకా అనేక అభివృద్ధి సంక్షేమాలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతున్నది అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్స్ ఎండీ బాబా షరీఫ్, కోరగొని లింగస్వామి, బండమీది మల్లేష్, కొయ్యడ సైదులు, గోపగోని లక్ష్మణ్, ఉబ్బు వెంకటయ్య, బొడిగె బాలకృష్ణ, దండా అరుణ్ కుమార్,బత్తుల ఆంజనేయులు, దేవాలయ కమిటీ చైర్మన్,బొబ్బిళ్ళ మురళి,చెవగొని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..



## విద్యార్థులంతా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో శిక్షణ పొందాలి

మందమర్రి ఫిబ్రవరి 22: వార్త మిర్రర్ ప్రతినిధి విద్యార్థిదశలోనే క్రమశిక్షణ,దేశభక్తి పెంపొందించుకునేందుకు విద్యార్థులంతా స్కౌట్స్ అండ్ గైడ్స్ లో శిక్షణ పొందాలని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ సూచించారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు బెడ్ న్ పొవెల్ జయంతి సందర్భంగా ప్రపంచ ఆలోచన దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై , బెడ్ న్ పొవెల్ చిత్రపటానికి పూలమాలవేసి,నివాళులు అర్పించి,సర్వమత సమ్మేళనం ప్రార్థన గీతంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్కౌట్ అండ్ గైడ్ వ్యవస్థాపకుడు బెడ్ న్ పొవెల్ పుట్టిన రోజు సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఫిబ్రవరి 22న ఆలోచన దినోత్సవం జరుపుకుంటారని తెలిపారు. సాహసమే ఊపిరిగా సేవే పరమావధిగా అందరం కలిసి ప్రపంచాన్ని మారుద్దామనే సందేశాన్ని ఆయన ఇచ్చారన్నారు.పిల్లలలో అపార శక్తి ఉందని గ్రహించి,చిన్నప్పటి నుండే వారిలో దేశభక్తి సేవా భావం పెంపొందించగలిగితే మెరుగైన సమాజాన్ని నిర్మించవచ్చునని విశ్వసించి, స్కౌట్ అండ్ గైడ్స్ ని స్థాపించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్,ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యామ్ సుందర్,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జె పురుషోత్తం,స్కౌట్ మాస్టర్ శక్తి కుమార్,గైడ్స్ మాస్టర్ కల్పలత,పాఠశాల ఉపాధ్యాయులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు.





## తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఛాంబర్ ని ప్రారంభించిన,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 : తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఛాంబర్,కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు హాజరయ్యారు.యాదాద్రి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఛాంబర్ లోకి ప్రవేశించారు. అనంతరం అర్చకులు ప్రభుత్వం విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వేద ఆశీర్వచనం అందజేశారు.ఈ ఛాంబర్ ప్రారంభోత్సవానికి ఆలేరు నియోజకవర్గం నుండి జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నారు. ప్రజాపాలనను తెలంగాణ ప్రజలు దీవించారు.ఆలేరు ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి,ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి,స్పీకర్ గడ్డం ప్రసాద్ కి తనను గుర్తించి ప్రభుత్వ విప్ గా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ ఛాంబర్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ఛాంబర్ ద్వారా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసి ప్రభుత్వం అందజేస్తున్న ఫలాలను ప్రతి లబ్ధిదారునికి అందించేందుకు కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు.



## మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 : స్వాతంత్ర సమరయోధుడు భారతరత్న దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.



## వెల్మజాల ఎంపిటిసి భర్త సంగి వెంకటాద్రి మృతి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 : యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల గ్రామానికి చెందిన కాంగ్రెసు పార్టీ ఎంపిటిసి సంగి అలివేల భర్త కాంగ్రెసు పార్టీ నాయకులు సంగి వెంకటాద్రి బుధవారం రోజున ఆకస్మికంగా మృతిచెందారు. మృతునికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఒక్క కుమారుడు, ఒక్క కుమార్తె.ప్రజలలో మంచి పేరుపొందిన వెంకటాద్రి మృతిచెందిన సమాచారం తెలిసిన వెంటనే ఆలేరు మాజీ ఎమ్మెల్యే బిక్షమయ్య గౌడ్ హాజరై మృతదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చినారు.



## శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయం ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి

ఆత్మకూర్(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (ఎం) మండల కేంద్రంలో శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయము ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుదగాని హరిశంకర్ గౌడ్. ఆత్మకూర్ (ఎం) మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ , స్థానిక ఎంపిటిసి యాస కవితఇంద్రారెడ్డి , మాజీ జెడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు , జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి , కోరె బిక్షపతి , గడ్డం దశరథ గౌడ్ , మాజీ సర్పంచ్, మాజీ ఎంపిపి ప్రతికంఠం హేమలత రాజు ,సాయి సేవ సమితి నాయకురాలు బీసు ధనలక్ష్మి మరియు మండల నాయకులు తదితరలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఛాంబర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ గడ్డం ప్రసాద్

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 : తెలంగాణ అసెంబ్లీలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఛాంబర్,కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా, స్పీకర్ గడ్డం ప్రసాద్ ,మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఛాంబర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం యాదాద్రి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందజేసి లడ్డు ప్రసాదం ఇచ్చారు.అనంతరం స్పీకర్ గడ్డం ప్రసాద్ బీర్ల ఐలయ్యకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.యాదాద్రి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి, ఛాంబర్ లోకి ప్రవేశించారు. అనంతరం అర్చకులు ప్రభుత్వం విప్ అలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి వేద ఆశీర్వచనం అందజేశారు.ఈ ఛాంబర్ ప్రారంభోత్సవానికి ఆలేరు నియోజకవర్గం నుండి జిల్లా మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నారు.ప్రజాపాలనను తెలంగాణ ప్రజలు దీవించారు. ఆలేరు ప్రజలకు రుణపడి ఉంటానన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి,ఆర్ అండ్ బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి,స్పీకర్ గడ్డం ప్రసాద్ కి తనను గుర్తించి ప్రభుత్వ విప్ గా నియమించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే ఈ ఛాంబర్ ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ ఛాంబర్ ద్వారా ఆలేరు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేసి ప్రభుత్వం అందజేస్తున్న ఫలాలను ప్రతి లబ్ధిదారునికి అందించేందుకు కృషి చేస్తానని బీర్ల ఐలయ్య తెలిపారు.



## స్వర్గస్థులు అయిన అహల్యమ్మ పార్ధీవ దేహానికి నివాళులు అర్పించిన పట్టణ కాంగ్రెస్ నాయకులు

### "బాధిత కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహకారాన్ని అందించిన పట్టణ కాంగ్రెస్"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో వృద్ధాప్యంతో స్వర్గస్థులు అయిన బలహీన కుటుంబానికి చెందిన రాచమల్ల అహల్యమ్మ పార్ధీవ దేహానికి నివాళులు అర్పించిన స్థానిక తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడే నగేష్ మరియు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య బీర్ల ఫౌండేషన్ సహకారంతో 5000 రూపాయలను బాధిత కుటుంబానికి అందచేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటు గుండెగాని అయిలయ్య, పంజాల నర్సయ్య ,ఎద్దు వెంకటేశ్వర్లు, పాశం అనంత రెడ్డి , జన్నాయికోడె యుగంధర్, యెలగందుల సైదులు, ఎలిమినేటి మురళి, కోరే కనకయ్య, రాచమల్ల జగన్,రాచమల్ల క్రిష్ణ ,రాచమల్ల రవి, బూడిది మహేష్, ఎలిమినేటి రాజు,ఎలిమినేటి సాయి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## శంకర్‌పల్లి లో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్.. ధర్మన్నగారి వెంకట్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ లో చేరిక

శంకర్‌పల్లి: ఫిబ్రవరి 22: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల మరియు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు ధర్మన్నగారి వెంకట్ రెడ్డి గురువారం చేవెళ్ల నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ఆధ్వర్యంలో నగరంలోని వికారాబాద్ జెడ్పి చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. జడ్పీ చైర్మన్.. వెంకట్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలను చూసే పార్టీలో చేరానన్నారు. కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి ఉదయ్ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి, కౌన్సిలర్ సంతోష్, మాజీ ఎంపిటిసి ఎజాస్, రాజు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు మహబూబ్ హుస్సేన్, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ నసీరుద్దీన్, నరసింహులు గౌడ్, కృష్ణారెడ్డి, భరత్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి ఉన్నారు.



## యాదాద్రి మేడారాన్ని దర్శనం చేసుకున్న ఆలేరు తాజా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 : యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని యాదాద్రి మేడారాన్ని గురువారం రోజు దర్శనం చేసుకున్న ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి. చల్లూరు యాదాద్రి మేడారానికి గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మొక్కలు చెల్లించుకుని బంగారం సమర్పించి పూజలు నిర్వహించారు.



## జిల్లా సదస్సు కరపత్రాల ఆవిష్కరణ

నడిగూడెం, ఫిబ్రవరి,22 వార్త మిర్రర్.

ఈ నెల 27న సూర్యాపేటలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని టిఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బాణాల అబ్రహం అన్నారు.గురువారం మండల కేంద్రంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ ల నాయకత్వంలో యస్ సి ల ఏబిసిడిలు వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు.సూర్యాపేటలో జరిగే జిల్లా సదస్సులో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు బండారు గురవయ్య,మాదిగ,నగెల్లి నాగరాజు మాదిగ ,వడకొప్పుల కలింగరావు, వీరమల్లు, కందుకూరి మధు మాదిగ,గోపలదాసు సందీప్ మాదిగ, బండారు శ్రీను మాదిగ,బండారు వెంకటేశ్వర్లు,బండారు నాగరాజు మాదిగ లు పాల్గొన్నారు...



## శ్రీ కనకదుర్గమ్మ వారి దేవాలయంలో ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శ్రీ శ్రీ కనకదుర్గ అమ్మ వారి దేవాలయంలో ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రజా పరిషత్తు చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , ఆలయ నిర్మాణ దాత ఏనుగు సురేందర్ రెడ్డి ,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, స్థానిక ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి,మాజీ జడ్పీటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, మాజీ ఎంపిపి ప్రతికంఠం హేమలత రాజు ,డి బాస్కర్ మరియు మండల నాయకులు పాల్గొన్నారు.



## ఆరే కటిక సంఘం అధ్యక్షుడిగా రఘునాధ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 22:-( వార్త మిర్రర్) ఆరెకటిక సంఘం సమావేశం గురువారం మిర్యాలగూడ పట్టణంలోని సంఘం భవనంలో జరిగిన ఎన్నికల్లో నూతన అధ్యక్షుడిగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన డబ్బికార్ రఘునాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షుడిగా మొండికార్ బాలాజీ, సహాయ ఉపాధ్యక్షుడిగా చిలుకూరి భానుప్రకాష్, కార్యదర్శిగా అండేకార్ గణేష్, సహాయ కార్యదర్శిగా టింగ్లికార్ రాజు, అందేకార్ రమేష్,, కోశాధికారిగా చిలుకూరి ప్రభాకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు అధ్యక్షుడిగా ఎన్నికైన రఘునాథ్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. ఆరెకటిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం తమ వంతు పోరాటాలు నిర్వహిస్తానన్నారు. తనను అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.



## బొబ్బిళ్ళ మురళి గౌడ్ ని ఘనంగా సన్మానించిన.. గాంధీ గ్లోబల్ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 22చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన్ ప్రతిష్టించిన ఆధ్వర్యంలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అధ్యక్షుడు గాఎన్నికైన బొబ్బిళ్ళ మురళి గౌడ్ ని సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి దేవస్థాన ధర్మకర్తలును చంద్రశేఖర్ గుప్త,వెంకటేష్, పోలోజు శ్రీలత శ్రీనివాస్, ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రీ నిటి విద్యాలయం డైరెక్టర్ కేవీబీ కృష్ణారావు, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల అధ్యక్షులు వెన్ సంధ్య,ట్రినిటి ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల, తదితరులు పాల్గొన్నారు..



## విద్య, సామాజిక న్యాయ రంగాల్లో పూలే సేవలు చిరస్మరణీయం....ఓయూ వీసీ ప్రొఫెసర్ వి.రవీందర్ ఓయూలో పూలే విగ్రహ ఆవిష్కరణ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 ...విద్య, సామాజిక న్యాయం, సమానత్వం కోసం మహాత్మా జ్యోతిబాపూలే సేవలు, దార్శనికత చిరస్మరణీయమని ఓయూ వీసీ ప్రొఫెసర్ వి.రవీందర్ అన్నారు. పూలే కృషి ఈ తరానికి ఆదర్శమని చెప్పారు. ఓయూలోని మహాత్మ జ్యోతిబాపూలే రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో పూలే విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ వి.రవీందర్ యాదవ్ మాట్లాడుతూ సామాజిక సాధికారత కోసం పూలే ఆశయాలను కొనసాగించాలని అన్నారు. విద్య, సామాజిక సంస్కరణలు, సాధికారత కోసం పాటుపడ్డ పూలే ఖ్యాతిని గౌరవించుకోవడం కోసం ఈ విగ్రహావిష్కరణ మైలురాయిగా నిలుస్తుందని అభివర్ణించారు. విగ్రహావిష్కరణలో పాల్గొన్న మహాత్మా జ్యోతిబాపూలే రీసెర్చ్ సెంటర్, బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ వెంకటేశ్వర్లు... సమాజంలో సమగ్ర, సాధికారత లక్ష్యంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకోసం తమకు మద్దతుగా నిలుస్తున్న సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం గారికి, ఫ్యాకల్టీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ, ఓయూ వీసీ ఓ.ఎస్.డి బి. రెడ్యా నాయక్, మైనారిటీ సెల్ డైరెక్టర్ సయ్యదా అజీమ్ ఉన్నిసా, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రీసెర్చ్ సెంటర్, ఎస్సీ, ఎస్టీ సెల్ డైరెక్టర్ డాక్టర్ బి.మంగు, వివిధ విభాగాల డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.



## జంబూద్వీప చరిత్ర తెలుసుకోవాలి

### "యాదాద్రి భువనగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరెళ్ళ రమేష్ మాదిగ"

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 :

జంబూద్వీప మాదిగ వాదం చర్చాగోష్ట్ బుధవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగింది. జంబూద్వీప బహుజన వాగ్గేయకారుడు నలిగంటి శరత్ కుమార్ పలు అంశాలపై ప్రస్తావించారు. రాబోయే తరానికి జంబుద్వీపాన్ని పరిపాలించిన ఆది జాంబవంతుని జీవిత చరిత్ర అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అదేవిధంగా అంబేద్కర్ జ్ఞానాన్ని పొంది మాదిగలు రాజకీయంగా,ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కూరెళ్ల రమేష్ మాదిగ, యువకవి రచయిత భైరపాక స్వామి మాదిగ, ఓయూ ఉదయ్ కుమార్ మాదిగ, క్యాసగళ్ల మహేందర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## దోమల వల్ల కలిగే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:డాక్టర్ లక్ష్మీ ప్రసన్న

నడిగూడెం,పిబ్రవరి 22,వార్త మిర్రర్ .దోమల వల్ల కలిగే వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని త్రిపురవరం ఆరోగ్య కేంద్రం,డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు.గురువారం మండలం లోని రామాపురం గ్రామం లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీప్రసన్న మాట్లాడుతూ.. దోమల నివారణ చర్యలు చేపట్టడానికి,ఇంటింటా సర్వే చేస్తున్నామని... దోమలు అధికంగా ఉన్న ప్రాంతాలలో దోమ మందు పిచికారీ చేయించాలన్నారు.ఇండ్లలో నీటి నిలువ ఉండకుండా సూచుకో వాలన్నారు. గ్రామం లో ఆరోగ్యశాఖ,ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయితీ సిబ్బంది ఇంటింటా సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మీప్రసన్న, ముగ్గురు సూపర్వైజర్లు, సిబ్బంది కళావతి, సురేంద్ర, విజయ్, కృష్ణమూర్తి, మంజుల, శైలజ, శ్రీదేవి, కిరణ్ ,విజయ్ కుమారి, రాధా,గీత,రమాదేవి,పద్మ,మంగా, ఆశా కార్యకర్తలు,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## అజ్మీర్ దర్గాను సందర్శించినసికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్ధనలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 ...సికింద్రాబాద్ ఎమ్మెల్యేతీగల్ల పద్మారావు గౌడ్ గురువారం చారిత్రాత్మకమైన అజ్మీర్ లోని దర్గా ను సందర్శించి మొక్కులు తీర్చుకున్నారు. సంప్రదాయబద్దంగా చాదర్ ను సమర్పించారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు మైనారిటీ ప్రముఖులతో పాటు బీ ఆర్ ఎస్ మైనారిటీ నేతలు కూడా సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు తో కలిసి అజమీర్ పర్యటనలో పాల్గొన్నారు.



## మూతపడిన ప్రాథమిక పాఠశాల-నిరుపయోగంగా మారిన పాఠశాల భవనం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లేక మూతపడింది. ఈ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి ఐదవ తరగతి వరకు కొనసాగుతుండేది. ఇప్పుడు విద్యార్థులు లేకుండా పోయి మూతపడింది. పిల్లల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలల మోజులో పడి తమ పిల్లలను పాఠశాల వాహనాల రాకపోకలు ఉన్నందున అటువైపు ఆకర్షితులై తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపడంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల మూతపడింది. ఇప్పుడు ఈ భవనం విద్యార్థులు లేకుండా పోవడంతో నిరుపయోగంగా ఉంది. ఈ పాఠశాల భవనంలో ఉన్న ఫర్నిచర్, పిల్లలకు చదివించే చార్టులు, పాఠశాలలో నిర్మించిన వాటర్ ట్యాంక్, వికలాంగులైన విద్యార్థుల కోసం నిర్మించిన మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి పాఠశాలకు పూర్వవైభవం తీసుకురావాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## బిఆర్ఎస్ నేత చింతల వెంకటేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిబిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని.పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన శ్రీనివాస్ .ఈ సందర్భంగా మాట్లాడుతూ జనహృదయనేతగా పేరొందిన.ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసే నాయకుడని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్




## జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల 60 వ వార్షికోత్సవ ఆహ్వానం

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 22యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యందు ఫిబ్రవరి 24 వ తేదీ శనివారం రోజున 60 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా జరిగే పాఠశాల వార్షికోత్సవకి పూర్వవిద్యార్థినీవిద్యార్థులందరికీ బాల్య మిత్రులందరికీ ఆహ్వానం పలుకుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వలిగొండలో మునుపెన్నడూ లేని విధంగా మన హైస్కూల్ కు హెడ్మాస్టర్ గావచ్చిన పూర్వ విద్యార్థి సుంకోజు భాస్కర్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగానిర్వహిస్తున్నారు. పూర్వ విద్యార్థినీ విద్యార్థులందరికీ ఆహ్వానం ఉన్నది, కావున మనమందరం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుచున్నాము.



## చెరువు కట్టపై గల చెట్ల తొలగింపు

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామం మధిర గోలిగూడెంలోమహాత్మా గాంధీ పనికి ఆహార పథకం కిందగ్రామంలోని మొర్లకుంట చెరువు కట్టపై ఉన్న చెట్లను తొలగించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇటీవల గ్రామ సభలో మండల ఏపీవో ని ఇట్టి పని గురించి అడగగా వెంటనే వారు స్పందించి కట్టకు నిధులను అందించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు మాట్లాడుతూ ఇట్టి నిధులు సరిపోకుండా ఉండడంతో దీన్ని కొరకు మరింత నిధులు సమకూర్చాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో కాసర్ల నరసింహారెడ్డి, కంచి రాములు మన్నెం రామ్ రెడ్డి మన్నెం జోగిరెడ్డి కొంతం ప్రభాకర్ రెడ్డి కొలను శ్రీనివాస్ రెడ్డి పన్నాల కృష్ణారెడ్డి కోలన్ యాదిరెడ్డి కంచి సత్తయ్య పిన్నింటి ఉమారాణి కొమురెల్లి జ్యోతి మన్నెం పుష్ప కంచి సమత మన్నెం ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



## నూతన దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

వలిగొండ వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో నెలువైన శ్రీ రామలింగేశ్వరస్వామి దేవస్థాన రాముని గుట్టపై అలనాడు శ్రీరాముడునడయాడిన గుట్టగా ప్రసిద్ధిగాంచిన దీనిపై శ్రీ భూదేవి శ్రీదేవి సహిత వెంకటేశ్వర స్వామి వారి ఆలయమును నిర్మించుటకు శంకుస్థాపన కార్యక్రమాన్ని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి అనంతరెడ్డి చేతుల మీదుగా భూమి పూజ మంత్రముగ్ధులైన వేద పండితులచే నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కోమటిరెడ్డి అనంతరెడ్డి మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి గ్రామ ప్రజలు ముందుకు రావాలని ఇందుకోసం దాతలు విరాళాలు కూడా ఇవ్వవచ్చని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కావెంకట్ రెడ్డి చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి, కోమటిరెడ్డి ఇంద్రారెడ్డి రవీందర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,కొలను లక్ష్మారెడ్డి వరకంతం వెంకటరెడ్డి కోలన్ సత్తిరెడ్డి వాకిటి రాంరెడ్డి వేముల అమరేందర్ వేముల యేసయ్య, పైళ్ళ రమణారెడ్డి, బొక్కమంగారెడ్డి బుగ్గ సత్తయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ సభ్యురాలుగా ఎన్నికైన రేణుక చౌదరిని సన్మానించిన రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగారెడ్డి



ఎల్బీనగర్ , 22 ఫిబ్రవరి మాజీ కేంద్రమంత్రి రేణుకా చౌదరి రాజ్యసభ సభ్యురాలిగా ఎకగ్రీవంగా ఎన్నికై ఎన్నికల అధికారి నుండి ధ్రువీకరణ పత్రం అందుకున్న సందర్బంగా గ్రేటర్ హైదరాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు సంరెడ్డి భుజంగ రెడ్డి మర్యాద పూర్వకంగా వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా రేణుకా చౌదరి దంపతులను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు.



# మోడీ నాయకత్వంలోనే దేశ అభివృద్ధి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 22చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రజాసంకల్పయాత్ర ను తంగడపల్లి రోడ్డులో నిర్వహించడం జరిగింది. రోడ్ షోలో పెద్ద ఎత్తున భాజపా కార్యకర్తలు పాల్గొన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ కరోనా సమయంలో దేశ ప్రజలకు మోడీ అండగా నిలిచారని పేర్కొన్నారు మోదీని ని మూడోసారి ప్రధానిగా ఆశీర్వదించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. తెలంగాణలో 17 ఎంపీ స్థానాలను గెలిపిస్తే కేంద్రం నుంచి రూ.లక్ష కోట్లు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామని చెప్పారు.అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించిందని. పార్లమెంటు ఎన్నికల్లో ఆ పార్టీకి గుణపాఠం చెప్పాలని కాటేపల్లి వెంకటరమణ రెడ్డి అన్నారు. ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఒకటి అమలు చేసిందని. ప్రయాణికులకు ప్రతి తగినట్లు బస్సులను పెంచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అప్పుల కోసం కేంద్రం చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. మేడిగడ్డ పై సిబిఐ విచారణ జరిపిస్తామని ఎన్నికల ముందు ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాట మార్చిందన్నారు.రాజకీయ లబ్ధి కోసమే మేడిగడ్డను వాడుకుంటుదన్నారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకులు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మండల అధ్యక్షుడు రెక్కల సత్తిరెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యుడు బూర నర్సయ్య గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగిడి మనోహర్ రెడ్డి, భాజపా నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## ప్రైవేట్ ఆసుపత్రి డాక్టర్, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

## డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓకుబాధితుడు ఎంసిపిఐయు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 22:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణం ఇస్లాంపురలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాహకులు అవసరం లేకున్నా స్టంట్లు వేసి రోగులను మోసం చేస్తున్నారని మిట్టగనుపుల ప్రవీణ్ కుమార్, ఎంసిపిఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వస్కుల మట్టయ్యలు గురువారం మిర్యాలగూడ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవికి ఫిర్యాదు చేశారు. తనకు జరిగిన అన్యాయాన్ని సాక్షాధారాలతో వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రి లో 6 మే 2023న అవసరం లేకున్నా వైద్య పరీక్షలకు రూ.15000లు, 1,90,000లక్షలు స్టంట్లకు తీసుకున్నారని ఆరోపించారు. తిరిగి 2 నెలలకు ఛాతి నొప్పి రాగా ఖమ్మం, హైదరాబాద్ ప్రైవేట్ ఆసుపత్రలకు వెళ్లగా నాణ్యత లేని స్టంట్లు వేశారని పేర్కొన్నారన్నారు. తనకు డాక్టర్ సంపత్ కుమార్, ఆసుపత్రి డైరెక్టర్ సైదిరెడ్డి వల్ల మళ్లీ అనారోగ్యానికి గురయ్యానని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.




## అవంతిపురం పంచాయతీ

## మాజీ కార్యదర్శి మదన్ పై కఠినచర్యలు తీసుకోవాలి

## ఎంసీపీఐయు డిమాండ్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 22:-()మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీలో రూ.30 లక్షల మేర అవినీతి, అక్రమాలు చేసిన ప్రజాప్రతినిధులు, మాజీ గ్రామ పంచాయతీ కార్యదర్శి మదన్ మోహన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎంపీడిఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓలకు గురువారం వినతి పత్రం సమర్పించినట్లు ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర కోశాధికారి పోతుగంటి కాశిలు తెలిపారు. ఈ సందర్భంగా మట్టయ్య మాట్లాడుతూ మదన్ మోహన్ కార్యదర్శిగా పని చేసే సమయంలో పంచాయతీ భవనానికి సమీపంలో ఉన్న 4 గుంటల భూమి బంధువుల పేర రాయించి 14లక్షలకు అమ్ముకున్నాడని ఆరోపించారుహరితహారం కింద నర్సరీ కోసం ఎకరం ప్రభుత్వ భూమి కేటాయిస్తే సర్పంచ్ డి. వెంకన్న, మదన్ మోహన్ కలిసి అమ్ముకున్నారని, ప్రభుత్వ బధిర పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచారని ఆరోపించారు. అప్పటి తహసీల్దార్ రామాదేవి సంతకం ఫోర్జరి చేసి పట్టాలు ఇచ్చారని, తహసీల్దార్ గణేష్ వచ్చిన తర్వాత ఫోర్జరి చేశారని వారిపై కేసులు పెట్టారని తెలిపారు. రికార్డులు అతను తన వద్దనే ఉంచుకుని ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శికి అప్పగించకుండా ఉంటే అధికారులు అతని వద్దకు%జూ% వెళ్లిభయ పెట్టకుండా నయనా తీసుకువచ్చారన్నారు. క్రమశిక్షణ చర్యగా త్రిపురారం మండలానికి బదిలీ అయిన ఇంకా అవంతిపురంలో జోక్యం చేసుకుంటున్నాడని అన్నారు. ఇలాంటి అవినీతి పునరావృతం కాకుండ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు జ్యోతి, డి.మోహన్, ఆశీర్వాదం, భరత్, ప్రశాంత్ లున్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 22 :పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికిన ఆలయ అర్చకులుమేడిపల్లి మండల పోరుమల్ల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు... స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని వేడుకొన్నారు..

# యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రజాభిప్రాయ సేకరణ తర్వాత పనులను పరిశీలించనున్న డిప్యూటీ సిఎం భట్టి, మంత్రులు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 22:-( వార్త మిర్రర్) నల్గొండ జిల్లా దామరచర్ల మండలంలోని వీర్లపాలెంలో 4 వేల మెగా విద్యుత్తు ప్లాంటు పనులను పరిశీలించడానికి శుక్రవారం మంత్రివర్గ బృందం ప్లాంట్ పనులను పర్యవేక్షించునున్నారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంటును 85 వేల కోట్లతో నిర్మాణ పనులను జెన్కో, ట్రాన్స్కో , బీహెచ్ఈఎల్ సంస్థలకు అప్పగించగా థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం కోసం 4500 ఎకరాల భూమిని సేకరించారు. ప్లాంటు నిర్మాణంలో 40 శాతం భూములను చెట్లు పెంచి గ్రీనరీ జోనుగా ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటించి, అటువంటి ఏర్పాట్లు చేయకపోవడంతో పాటు, ప్రధమంగా కేంద్ర ప్రభుత్వానికి ఇచ్చిన రిపోర్టులో కేవలం విదేశీ బొగ్గును వాడుతామని తెలియజేశారు. దీనికి పర్యావరణ కార్యకర్తలు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయడంతో పాటు ఈ పవర్ ప్లాంట్ కు చేరువగా ఉన్న అమరాబాద్ ఫారెస్ట్ దగ్గరగా ఉండటంతో పలువురు సామాజిక కార్యకర్తలు కేసు వేయడంతో ప్రాజెక్టు పనులు పూర్తిగా నిలిచాయి. నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ థర్మల్ పవర్ ప్రాజెక్టుపై దృష్టి పెట్టడంతో పాటు గత ప్రభుత్వంలో ఉన్న ప్రజా ప్రతినిధులు పవర్ ప్లాంట్ నిర్మాణంలో భూములు ఎక్కువ శాతం ఫారెస్ట్ ఆధీనంలో ఉన్న భూములను వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన భూములతో పాటు, కొంత స్వార్జిత భూములు ఉన్నాయి. కానీ వ్యవసాయం చేసుకుంటున్న రైతులను ఇతరుల పేరు మీద స్థానిక నాయకులు అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపణలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. దీంతో ఇటీవల ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ నాలుగు రోజులు పర్యటించి రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఎందుకు సంబంధించిన పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. కానీ నూతన ప్రభుత్వం యాదాద్రి పవర్ ప్లాంట్ పనులను పూర్తిచేయాలని ఉద్దేశంతో అధికారులకు తెలపడంతో సంబంధిత అధికారులు మరొకసారి ప్రజాభిప్రాయం సేకరించాలని బుధవారం ఏర్పాటుచేసిన ప్రజాభిప్రాయ సేకరణలో అధికారులకు భూములు కోల్పోయిన రైతులతో పాటు, ఈ పవర్ ప్లాంట్ నిర్మాణం వల్ల కలిగే వాతావరణ దుమ్ము కాలుష్యాన్ని నిలువరించాలని ఎక్కువమంది తమ అభిప్రాయాలను తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణలో జరిగిన అభిప్రాయంతో పాటు ,గత ప్రభుత్వంలో చేపట్టిన పవర్ ప్లాంట్ పనులను క్షుణ్ణంగా పరిశీలించడానికి శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.



ఉత్తంకుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలు ఈ నెల 23న దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామ పరిధిలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను సందర్శించనున్నారని అధికార ప్రకటనలో పేర్కొన్నారు. 23ఉదయం 8గంటలకు క్యాంపు ఆఫీస్ల నుండి బయలు దేరి 10:30 దామరచర్లలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి,10:45 నుండి ఒంటి గంట వరకు పవర్ ప్లాంట్ సందర్శించి టీఎస్ జెన్కో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, విశ్రాంతి అనంతరం మధ్యాహ్నం దామరచర్ల నుండి హైదరాబాద్ కు బయలు దేరుతారని పర్యటన షెడ్యూల్ లో పేర్కొన్నారు. కానీ మంత్రుల పర్యటన మాత్రం ఈ ప్రాజెక్టు పనులపై జరిగిన కాంట్రాక్టర్ల భూముల సేకరణ ఇతర పనులను క్షుణ్ణంగా పరిశీలించే అవకాశం ఉందని ఈ ప్రాంత ప్రజలు పర్యావరణ ప్రేమికులు అనుకుంటున్నారు. ఈ థర్మల్ పవర్ నిర్మాణంలో అనుకున్న బడ్జెట్ కన్నా ఎక్కువ కాలయాపన జరగడంతో నిర్మాణ వ్యయం పెరుగుతుందని, ఇది కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే విధంగా ఉంటుందని ఈ పవర్ ప్లాంట్ నిర్మాణం వల్ల సమీప ప్రాంతంలో ఉన్న వ్యవసాయ భూములతో పాటు, సాగర్ కుడి కాలువ ద్వారా విజయవాడ ప్రకాశం బ్యారేజ్ కు వెళ్లి నీటి కాలుష్యం లేకుండా చూడాలని ప్రజలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# అబద్దాలు చెప్పి అధికారాల్లోకి వచ్చారు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 22 :పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చే ముందే ఆరు గ్యారెంటీల అమలుకు జీవోలు విడుదల చేయాలి.కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్మేడిపల్లి మండలం పోరుమల్లలో మీడియా సమావేశంవంద రోజుల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలియాసంగి పంటకు ఏప్రిల్, మే మాసాల్లో ?500ల బోనస్ ఇవ్వాలిఎన్నికల కోడ్ పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేయొద్దు ఆచరణకు సాధ్యం కాని...అమలు కానీ హామీలు ఇచ్చి ఓట్లు దండుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు ఇచ్చిందని...వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పినారని...పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చేలోగానే ఆరు గ్యారెంటీల అమలుకు ఈ రెండు,మూడు రోజుల్లోనే జీవోలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీల పేరుతో సంతకాలు చేసిన పత్రాలను ప్రజల దగ్గరకు ఇంటింటికి తీసుకెళ్లారని...ఇప్పటి వరకు ఒక్క గ్యారెంటీ కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదని..ఒక్క హామీలో ఉచిత బస్సు ప్రయాణం 33శాతం మాత్రమే పూర్తి అయిందని,అందులో ఇంకా 67శాతం మిగిలే ఉందని పేర్కొన్నారు.మహాలక్ష్మి పథకంలో మూడు ఉప గ్యారెంటీలు ఉన్నాయని 500లకే సిలిండర్, ప్రతి మహిళలకు 2500 పెన్షన్ వంటి హామీలు ఉన్నాయని తెలిపారు.వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు నోరుమెదపడం లేదని పేర్కొన్నారు.వారం పది రోజుల్లోనే పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందని ,ఎన్నికల కోడ్ ఉందనే సాకుతో తప్పించుకునే ప్రయత్నం రేవంత్ రెడ్డి సర్కారు చేసే అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయని పేర్కొన్నారు.రెండు రోజుల్లోనే 200ల యూనిట్ల కరెంటు, 500లకే సిలిండర్ వంటి హామీలు అమలు చేస్తామని పత్రికలలో వచ్చిన వార్తా కథనాలు చూడటం జరిగిందని, ఒకవేళ ఇవి రెండూ అమలు చేస్తే మిగతా హామీలకు కూడా వెంటనే జీవోలు విడుదల చేయాలని కోరారు.ప్రతి క్వింటాలుకు 500ల బోనస్ ఇస్తామని చెప్పారని, కానీ కాంగ్రెస్



కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదండరామ్ రెడ్డి గారు ఇప్పుడు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధర వస్తేనే బోనస్ ఇస్తామని మాట్లాడుతున్నారని...ఇప్పుడు ఎక్కడ కూడా కనీస మద్దతు ధర కంటే రైతులు ధాన్యం విక్రయించడం లేదన్నారు. తెలంగాణ రైతాంగానికి ఎప్రిల్, మే మాసాల్లో ప్రభుత్వం రైతులకు క్వింటాలుకు ?500ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కల్యాణ లక్ష్మీ ద్వారా ?లక్షతో పాటు తులం బంగారం కూడా ఇవ్వాలని అన్నారు.ప్రతి మహిళకు ?2500లు, వృద్ధులు,వితంతువులు, ఒంటరి మహిళలకు ?2016 ఉన్న పెన్షన్ ను ?4000లకు పెంచాలని, వికలాంగులకు ?6000ల పెన్షన్ ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ, జడ్పీ వైస్ చైర్మన్ హరిచరణ్ రావు, కథలాపూర్ మండల జడ్పీటీసీ నాగం భూమయ్య,ఎంపీపీ ఉమాదేవి - రమాకాంతరావు,టిటిడిసి బ్యాంక్ డైరెక్టర్ మిట్టపల్లి రమేష్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సత్తిరెడ్డి, ఎంపీటీసీ వినోద - సాగర్, జక్కుల నాగరాజు యాదవ్, దూలం సంపత్, ద్యావ మధుసూదన్ రెడ్డి, లక్ష్మణ్, మేడిపల్లి మండల టిఆర్ఎస్ పార్టీ మైనారిటీ అధ్యక్షుడు మహమ్మద్ అజీమ్, యువ నాయకుడు పెద్దిరెడ్డి ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ లో ఘనంగా శ్రీ సంతూ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలు

## సేవాలాల్ మహారాజ్ సమాజ హితం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి

## సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజంలోకి తీసుకెళ్లాలి

## హైదరాబాద్ నగరంలో సేవాలాల్

## మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేయబోతున్న ప్రభుత్వం

## 285 వ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ ఫిబ్రవరి 22 వార్త మిర్రర్ మనిషిగా పుట్టి మహర్షిగా మారి బంజారాల జీవితాల్లో వెలుగుల నింపి, బంజారాల జాతి జనుల ద్వారా దైవత్వాన్ని పొంది పూజింపబడుతున్న ఆదర్శమూర్తి శ్రీ సంతూ సేవాలాల్ మహారాజ్ అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా పట్టణంలోని స్థానిక బంజారా భవన్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సద్గురు సంతూ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలు దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరకొండ డివిజన్ పరిధిలోని బంజారాలు స్థానిక బంజారా భవనం నుండి బస్టాండ్ సెంటర్ వరకు లంబాడి సంస్కృతి వేషధారణలతో నృత్యాలతో పాటు వారి ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు. అనంతరం స్థానిక శ్రీ సంతూ సేవాలాల్ మహారాజ్ నిర్మాణ ఆలయంలో బంజారా సంఘం ఎమ్మెల్యే బాలు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బంజారా భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని ఆయన అన్నారు. సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గొప్ప విషయం అని ఆయన అన్నారు. సంతూ సేవాలాల్ మహారాజ్ జయంతిని కొన్ని సంవత్సరాలుగా జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని గత ప్రభుత్వాన్ని కి ఎన్నిసార్లు విన్నవించిన సెలవు దినం ప్రకటించలేదని ప్రస్తుత ప్రజా పాలన ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే కాదనకుండా సేవాలాల్ మహారాజ్ జయంతి సెలవు దినంగా ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయం అని బంజారాల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక స్థానం ఉందని వారన్నారు. రాబోవు రోజులలో హైదరాబాద్ నగరంలో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వారు తెలిపారు.



ముఖ్యంగా బంజారాల కోసం సేవాలాల్ మహారాజ్ అహర్నిశలు కృషి చేశారని ఆయన వ్యాఖ్యానించారు. సేవాలాల్ మహారాజ్ సమాజ హితం కోసం ఆయన చూపిన మార్గం సదా చిరస్మరణీయం వారు అన్నారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజంలోకి తీసుకెళ్లడంతో పాటు తమ వంతుగా వాటిని పాటించడానికి కృషి చేయాలని వారు తెలిపారు.అహింస, మత్తు, ధూమ పానాలకు దూరంగా ఉండాలని హితువు పలికి యావత్ ప్రజానికానికి ఆదర్శంగా నిలిచారని, బంజారా జాతిని చీకటి నుంచి వెలుగులోకి తీసుకొచ్చిన ఒక విప్లవ చైతన్య మూర్తి అని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు.గిరిజనులకు ఆదర్శప్రాయుడే కాకుండా దేశం గర్వించదగ్గ గొప్ప ఆధ్యాత్మికవేత్త, సమాజ శ్రేయస్సు కోసం సంత్ సేవాలాల్ చూపించిన మార్గం ఆదర్శనీయమనీ సేవాలాల్ మహారాజ్ తన బోధనల వల్ల బంజారా జాతి పురోగమించడానికి ఎంతో కృషి చేశారని ఆయన పేర్కొన్నారు.సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో పయనించి, ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బంజారా సమాజాభివృద్ధికి కృషి చేస్తుందని, గిరిజన బంజారాలలో రాష్ట్ర ప్రభుత్వం గుండెల్లో పెట్టి చూసుకుంటుందని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, డిటిడబ్ల్యుఓ రాజ్ కుమార్,బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్కు నాయక్,నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్,మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపీపీ జాను యాదవ్, పార్వతిచందు నాయక్,జడ్పీటీసీలు బాలు, బుజ్జిలచ్చిరం,పీఏ సీఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,బంజారా సంఘం నాయకులు కొర్ర పాండు నాయక్,వి.పాపా నాయక్, ఎం.లక్పతి నాయక్, ఆర్.బొద్య నాయక్, కొండా నాయక్, దస్రు నాయక్,దేవరకొండ బంజారా సంఘం పట్టణ అధ్యక్షులు దేవేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి కొర్ర శంకర్, నియోజకవర్గ ఉద్యోగుల సంఘం అధ్యక్షులుకె. చందర్ నాయక్,యూవజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్,జర్పుల లక్ష్మీ తిరుపతి,నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ డివిజన్ నాయకులు లోచన్ సింగ్,ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు కుమార్.కొర్ర బాలకృష్ణ. నాగరాజ్ నాయక్.రమ్మీ నాయక్.సుభాష్ నాయక్,రమేశ్ నాయక్, మాజీ ఎంపీటీసీ బిక్కు నాయక్, మాజీ సర్పంచ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు..

# ప్రతి ఒక్కరూ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి

## దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 22 వార్త మిర్రర్ ప్రతి ఒక్కరూ శ్రీ రేణుకా ఎల్లమ్మ తల్లి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం కొండమల్లెపల్లి పట్టణంలో రేణుకా ఎల్లమ్మ తల్లి దేవాలయ తొలి వార్షికోత్సవం కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.....దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తూలిసిరం,రమావత్ దిప్ల,నేనావత్ భద్రు,రమేష్,బొడ్డుపల్లి కృష్ణ, జోహర్లాల్, ఆలయ వ్యవస్థాపకులు సాల్వది ధనిష్ఠ -సుశీల,తదితరులు పాల్గొన్నారు.





## నూతన వధూవరులకు రామన్న కల్యాణ కానుక అందచేత

దేవరకొండ ఫిబ్రవరి 22 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గత 3 సంవత్సరాలుగా మైనంపల్లి ఎంపీటీసీ కొర్ర గౌతమి-రాంసింగ్ నాయక్ ఆడబిడ్డ కల్యాణ సమయంలో తను సొంతంగా అందించే 2016/-రూపాయలను అందిస్తున్నారు. నేడు మైనంపల్లి గ్రామ పరిధిలోని ముడవత్ బిచ్చు-జయ ల కుమార్తె అమృత -దేవేందర్ ల వివాహానికి హాజరై 2016/-రూపాయల కానుకను అందించారు. ఈసమావేశంలో మాజీ ఉప సర్పంచ్ వెంకట్.చందు. రాంజీ.దాసు. గౌతమ్ సీతారాం నాగ తదితరులు ఉన్నారు...



## రామంతపూర్ గ్రామంలో ఎస్ బి ఐ సర్వీస్ పాయింట్ ప్రారంభం

డిండి ఫిబ్రవరి 22 వార్త మిర్రర్ :డిండి మండలం రామంతపూర్ గ్రామంలో గురువారం నాడు ఎస్బిఐ ఏజీఎం సన్యాసిరాజు నల్గొండ ఏవో మాడ్యూల్ ఓ బి సి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్.వి. టి, ఎంపీటీసీ శేఖర్ రెడ్డి లు నూతన ఎస్బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ గ్రామంలో ప్రారంభించినారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామంలో నూతనంగా ప్రారంభించిన ఎస్బిఐ సర్వీస్ పాయింట్ లో రోజుకు 30 వేల వరకు లావాదేవీలు జరుపుకోవచ్చని వారు తెలిపారు.దేవరకొండ ఎస్బిఐ శాఖ దాదాపు 25 కిలోమీటర్లు దూరంలో ఉంటుందని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా గ్రామంలో సర్వీస్ పాయింట్ ప్రారంభించామని ప్రజలు ఖాతాదారులు ఈ యొక్క సౌకర్యాన్ని వినియోగించుకోవాలని వారున్నారు. ఈ కార్యక్రమంలో టి.బుచ్చిరెడ్డి, పాయింటు నిర్వహించే వారు ఆంజనేయులు, ఎఫ్ఓఎస్ రాజ్ కుమార్, పర్వతాలు, రాములు ఖాతాదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నాగపూర్ లో జరిగే 72వ ఆల్ ఇండియా పోలీస్ క్రీడలకు ఎంపికైన రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ ఆమేట



వార్త మిర్రర్ కథలాపూర్ ప్రతినిధి ఫిబ్రవరి 22జగిత్యాల జిల్లామహారాష్ట్ర (నాగపూర్ )లో జరిగే 72 వ ఆల్ ఇండియా పోలీస్ క్రీడలకు తాండ్రియాల కు చెందిన రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ ఆమేట ఎన్నికైనట్లు రాష్ట్ర పోలీస్ విభాగం తెలిపింది.ఈ నెల 26 నుండి మార్చ్ 02 తేదీలలో మహారాష్ట్ర లోని నాగపూర్ పట్టణంలో జరిగే క్రీడలలో టేబుల్ టెన్నిస్ విభాగం నుండి సింగిల్స్, డబల్స్,మిక్సిడ్ డబల్స్ విభాగం లలో పాల్గొంటున్నాడు.చిన్నప్పటి నుండి క్రీడాకారుడిగా పేరు పొందిన అశోక్ స్కూల్ స్థాయిలో, జిల్లా స్థాయిలో అలాగే డిగ్రీ,యూనివర్సిటీ స్థాయిలలో టేబుల్ టెన్నిస్ విభాగంలో ఎన్నో బహుమతులు సాధించాడని అలాగే తాను ఏ వృత్తిలో వున్నా కూడా క్రీడలను మాత్రం విస్మరించలేదని అతని చిన్ననాటి మిత్రులు, శ్రేయోభిలాషులు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ ఆమేట ఎంపిక పట్ల పాలేపు రాజేష్, తెడ్డు ప్రశాంత్, పానుగంటి సాగర్, పానుగంటి రాజు, గ్రామస్తులు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.





## కొలువుతీరిన సమ్మక్క వనం నుండి జనంలోకి సమ్మక్క-సారలమ్మ లు

పోటెత్తిన భక్తులు ఏరియాలోని ఆర్కే 1ఏ గని పై సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాల్లో గురువారం సమ్మక్క అమ్మ వారు గద్దె పై కొలువు తీరింది. అమ్మవారిని గిరిజన పూజారులు, సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు గిరిజన సాంప్రదాయం ప్రకారం పూజలు నిర్వహించి అమ్మవారిని గద్దెకు చేర్చారు. ఈ మహోత్సవానికి ముఖ్యఅతిథులుగా ఏరియా జీఎం మనోహర్,సేవా అధ్యక్షురాలు సవిత మనోహర్ లు హాజరై,పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్కే 1ఏ గనిపై నిర్వహించూ సమ్మక్క సారలమ్మ జాతరకు పట్టణ, చుట్టుపక్క గ్రామాల ప్రజలు, ఉద్యోగులు అందరు విచ్చేసి, అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని కోరారు.సమ్మక్క సారలమ్మ లు కొలువు తీరడంతో భక్తులు అమ్మవార్లను దర్శించుకొని, మొక్కలు చెల్లించెందుకు పోటెత్తారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు సింగరేణి ఏరియా యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేసింది.శుక్రవారం అమ్మవార్లకు భక్తులు చెల్లించడం జరుగుతుంది. అనంతరం శనివారం అమ్మవార్ల వన ప్రవేశంతో జాతర ముగుస్తుంది.జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం గట్టి బందోబస్తు నిర్వహిస్తుంది.ఈ కార్యక్రమంలో సమ్మక్క, సారలమ్మ పూజారి దూలం కనకయ్య గౌడ్,సింగరేణి అధికారులు,యూనియన్ నాయకులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.-అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే వివేక్ తనయుడు వంశీ ఆర్కే 1ఏ గని సమీపంలోని సమ్మక్క సారలమ్మ జాతరకు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ తనయుడు వంశీ కృష్ణ విచ్చేసి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఆయన వెంట జిల్లా పరిషత్ చైర్ పర్సన్ నల్లాల భాగ్య లక్ష్మి,మాజి ఎమ్మెల్యే నల్లాల ఓదెలు,కాంగ్రెస్ నాయకులు, సోత్కు సుదర్శన్,గుడ్ల రమేష్,గ%శీ%దే రామ్ చందర్,రఘునాథ్ రెడ్డి, ఒద్నాల కొమురయ్య,తిరుమల్ రెడ్డి, పాల్గొన్నారు.



## మహాశివరాత్రి ఏర్పాట్లపై సమీక్షించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 22:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ నియోజకవర్గంలోని దామరచర్ల మండలం వాడపల్లిలో మహాశివరాత్రి నిర్వహణపై మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గురువారం సమీక్షించారు. వాడపల్లి క్రిష్ణా నది తీరంలో గల శ్రీ మీనాక్షీ అగస్థేశ్వర స్వామి ఆలయాన్ని బిఎల్ఆర్ దర్శించుకున్నారు. మహాశివరాత్రి వేడుకలకు వచ్చే భక్తులకు కావాల్సిన ఏర్పాట్లపై ఆలయ కమిటీకి, గ్రామ నాయకులకు తెలిపారు. మహాశివరాత్రి వేడుకలకు వచ్చే భక్తులకు పార్కింగ్, స్నానాలకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఏర్పాట్లు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## ఘనంగా హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉర్సు ఉత్సవాలు

## పోటెత్తిన జన సందోహం

## దర్గా, మక్కా మహేశ్వర స్వామి

## కళ్యాణానికి ప్రజా ప్రతినిధులు అధికారులు హాజరు



చింతపల్లి, వార్త మిర్రర్ ఫిబ్రవరి 22కోరిన కోరికలు తీర్చే దైవంగా హిందూ ముస్లిం ఐక్యతకు ప్రతీకగా నల్లగొండ జిల్లాలో రెండవ జాన్ పాడుగా చింతపల్లి మండలం పీకే మల్లేపల్లి గ్రామంలో విరాజిల్లుతున్న హజరత్ అబ్బాస్ షరీఫ్ దర్గా అని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు పేర్కొంటున్నారు. ఈనెల 21 నుండి పీకే మల్లేపల్లి గ్రామంలో ప్రారంభమైన ఉరుసు ఉత్సవాలు అత్యంత వైభవపేతంగా కన్నుల పండుగగా హైదరాబాదు నుండి తీసుకువచ్చిన సందాల్ (గందం) ను బుధవారం రాత్రి ఊరేగించి గురువారం ఉదయం తెల్లవారుజామున దర్గాకు చేర్చడం జరిగింది. గత 60 సంవత్సరాల నుండి ఈ దర్గాకు నల్లగొండ జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి కూడా వేలాదిమంది భక్తులు విచ్చేసి తమ సొంత ఖర్చులతో ఉర్సు కార్యక్రమాలు నిర్వహించారు. మొట్టమొదటిగా పీకే మల్లేపల్లి గ్రామంలో జనాబ్ మహమ్మద్ లతీఫ్ సాహెబ్ ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఆనాటి నుండి నేటి వరకు ఈ ఉత్సవ కార్యక్రమాలు అత్యంత వైభవ్వేతంగా నిర్వహించడం జరుగుతున్నాయి. ఇటీవల మహమ్మద్ లతీఫ్ సాహెబ్ స్వర్గస్తులు అయినప్పటికీ వారి కుమారుడు మహమ్మద్ చాంద్ పాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు అందరి సహకారంతో దినదిన అభివృద్ధి చెందుతూ ఈ దర్గా మరి ఎంతో ముందుకు వెళుతుంది. ఈ ఉత్సవ కార్యక్రమాలకు జిల్లా నుండి కాకుండా ఇతర జిల్లాల నుండి వేలాది మంది భక్తులు హాజరై దర్గాను దర్శించుకుని మొక్కలు చెల్లించుకుంటున్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన భక్తులకు దర్గా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. మరో రెండు రోజులు ఈ ఉత్సవ కార్యక్రమాలు దర్గా వద్ద కొనసాగుతాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు ప్రజాప్రతినిధులకు, వివిధ పార్టీల ముఖ్య నాయకులకు నేతలకు, దర్గా కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించిన అనంతరం ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని అందజేశారు.



## ప్రజాసమస్యల పరిష్కార దిశగా పయనిస్తాం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

వార్తమిర్రర్, ఇబ్రహీం పట్నం ప్రతినిధి ఫిబ్రవరి 22

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే మల్ రెడ్డీ రంగారెడ్డి హామీ ఇచ్చారు. గురువారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన బడ్జెట్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్ధికి నిధులు కావాలని ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించినట్టుగా తెలిపారు. 14 శాఖలకు సంబంధించిన అధికారులతో అభివృద్ధిపై చర్చించినట్లు తెలిపారు. రానున్న ఎండ కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ లోని పలు కాలనీలలో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీలు, వీధిలైట్లు, పరిసరాల పరిశుభ్రత, స్థానికంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఇబ్రహీంపట్నం కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో సాగర్ రహదారిపై ట్రాఫిక్ నిబంధనలను సంబంధించిన సూచనలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతంలో జరుగుతున్న గంజాయి అమ్మకాలపై నిఘా ఏర్పాటు చేసి గంజాయిని నిర్మూలించి అరికట్టాలని తెలిపారు. గంజాయి సేవించడం వలన యువకులు మత్తుకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు , దొంగతనాలకు పాల్పడుతున్నారని, తెలియజేశారు. గంజాయి నిర్మూలనకు స్థానిక పోలీసులు ఎక్సైజ్ అధికారులు గంజాయి అమ్మక దారులపై కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి, వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## సికింద్రాబాద్ లో ఘనంగా కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి బర్తడే వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 22. బిజెపి సికింద్రాబాద్ కంటెస్టడ్ ఎమ్మెల్యే, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి జన్మదిన వేడుకలు నాయకులు, కార్యకర్తల మధ్యన ఘనంగా జరుపుకున్నారు. లాలాపేట్ లో బిజెపి నాయకులు సుక్క గణేష్ ముదిరాజ్ నివాసంలో పలువురు నాయకులు కార్యకర్తలు ఏర్పాటుచేసిన బర్త్ డే కేకును ఆయన కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుక్క గణేష్ ముదిరాజ్,శ్రీనివాస్ చారి, వీరన్న, కొన్నె సంపత్, ప్రకాష్ గౌడ్, రాము వర్మ, ప్రమోద్, జమ్మికుంట వేణు, క్రాంతి ముదిరాజ్, రాజు, శంకర్, నాగేందర్, శ్రీను, రమేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

చింతపల్లి, వార్తమిర్రర్ ఫిబ్రవరి 22 మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామంలో శ్రీ మక్కా ఉమామహేశ్వర స్వామి దేవాలయాల్లో అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా దర్గా పై భాగంలో ఉన్న శివాలయంలో హజరత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలను పురస్కరించుకొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని వేద పండితులచే అత్యంత వైభవ్వేతంగా కన్నుల పండుగగా వేలాదిమంది భక్తులు నడుమ వేదమంత్రోచరణలతో వేలాది కనులారా విందంగా. నిర్వహించారు. గురువారం నిర్వహించిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో కొత్త తిరుపతిరావు దంపతులు అదేవిధంగా రమేష్ రెడ్డిలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనంగా ఒకపక్క శివపార్వతుల కళ్యాణం మరోపక్క గుట్ట కింది భాగంలో దర్గా 55వ ఉరుసు ఉత్సవం భక్తి భావంతో నిర్వహించుకోవడం జరిగింది. ప్రతి ఏటా ఈ కార్యక్రమాలు దాతల సహకారంతో ముందుకు వెళ్తూ ఉత్సవాలు నిర్వహించడం ఆనాటి నుండి నేటి వరకు వస్తుంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా భక్తిశ్రద్ధలతో వేలాది మంది భక్తులు ఈ ఉర్సు ఉత్సవాలకు హాజరై శివపార్వతుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మండలం నుండి కాకుండా వివిధ ప్రాంతాల నుండి వివిధ జిల్లాల నుండి వేలాది మంది భక్తులు హాజరై మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు దర్గా కమిటీ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ టిఆర్ఎస్ నాయకులతో కలిసి చాదర్, సందల్ ( గంధం) దర్గాకు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం కుమార్ కు సార్ వాళ్ళతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలు శాఖల అధికారులకు ప్రజా ప్రతినిధులకు, దర్గా కమిటీ నిర్వాహకులు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టారు.సంగారెడ్డి తాహాసిల్దార్ పర్వీన్ షేక్, నాంపల్లి సిఐ, జలంధర్ రెడ్డి, చింతపల్లి ఎస్ఐ బి. యాదయ్య మర్రిగూడ ఎస్ఐ, దర్గా కమిటీ నిర్వాహకులు కె.వి. రమేష్ రాజు, దర్గా ముత్తవల్లి మహమ్మద్ చాంద్ పాషా, మహమ్మద్ షరీఫ్, జహంగీర్, సులేమాన్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మోటకొండూర్ మండల ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి: ఎస్సై తేజం రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ ఫిబ్రవరి 22 : యాదాద్రి భువనగిరి జిల్లా మొటకొండుర్ మండలంలోని ప్రజలు సమ్మక్క- సారలమ్మ జాతరకు వెళ్ళే భక్తులు వీలైనంత వరకు మీ ఇంటిలో విలువైన వస్తువులు, నగదు, బంగారు ఆభరణాలు ఉంచకండి.విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపరుచుకొండి. లేదా బ్యాంకులలో భద్రంగా దాచిపెట్టుకొండి.ఇంటి నుండి బయట ప్రదేశాలకు వెళ్ళేటపుడు మీ చుట్టుపక్కల ఇంటి వారికి చెప్పి వెళ్ళండి. అలాగే స్థానిక పోలీస్ లకు సమాచారం ఇవ్వండి.ఇంటి ముందు రూమ్ లో లైట్ ఆన్ చేసి వెళ్ళండి. ఇంటి ముందు చెప్పులు విడిచిపెట్టి ఉంచండి.మీ ప్రాంతంలో అపరిచిత వ్యక్తులు సంచరించినా, కొత్త వ్యక్తులు నివసిస్తున్న పోలీసులకు సమాచారం అందించండి. నెంబర్ ప్లేట్ లేని వాహన దారులు, అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించండి.రాత్రి పూట ఆరు బయట గానీ, డాబా పైన కానీ నిద్రించకండి.ఇంటి తాళం చెవి జాగ్రత్తగా దాచిపెట్టుకొండి.బంగారు ఆభరణాలు మెడలో ధరించినపుడు జాగ్రత్త వహించండి.చీర కొంగుతో బయట వ్యక్తులకు కనపడకుండా ఉంచుకోండి.బస్సుల్లో, ఆటోలో, రద్దీగా ఉన్న ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండండి. దొంగతనాలు కాకుండా పోలీసులతో పాటు పౌరులుగా మీరు కూడా ముందస్తు జాగ్రత్తలు వహించండి.మీ గ్రామంలోని యూత్ సభ్యులను రాత్రి గస్తిలో పోలీసులతో పాటు తిరిగి మీ గ్రామ శ్రేయస్సుకు భాధ్యత వహించేలా చూడండి.ఏ సమస్య ఎదురైనా వెంటనే పోలీస్ ఎమర్జెన్సీ నెంబర్ 100 కి కాల్ చేయండి. లేదా మోటకొండూర్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712662486. కి ఫోన్ చేసి సమాచారం అందచేయాలని ఎస్సై తేజం రెడ్డి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

## సాధ్యం కానీ పథకాలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ గెలిచిందిబీ



వార్త మిర్రర్ మోత్కూర్ ఫిబ్రవరి 22కాంగ్రెస్ గెలిచే ఎనబై రోజులైంది ఇస్తామన్నారు .అరు గారెంటీలో తుంగలో తొక్కిండు .మళ్లీ ఎంపీ ఎలక్షన్ల గురించి అరు గ్యారంటీలో ముందుకు తీసుకొస్తుండు ఇప్పుడు కాంగ్రెస్కు బుద్ధి చెప్పడానికి ప్రజలు చూస్తుంద్రు ఆరు గ్యారంటీలో ఆకాశాన్ని చూపించి రైతులను నేల నాకించిండు తొంబై రోజుల తర్వాత కూడా హెూం శాఖ మంత్రి ఎవరికి ఇవ్వాలో తెలవని మన ముఖ్యమంత్రి మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తానని మహాలక్ష్మి పథకం మరిచిపోయిండు రోజురోజుకు ఇలాంటి చేతకాని ప్రభుత్వాన్ని ఎందుకు గెలిపించామని ప్రజలలో ఉంది ముందు వస్తున్న ఎంపీ ఎలక్షన్లో మన బి ఆర్ఎస్ నేతలను గెలిపించుకావాలని మోత్కూరు మండలం దాచారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త రాజు విలేకరులతో చెప్పారు.



## మానకొండూర్ నియోజక ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని

## సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని దేవక్కపల్లి గ్రామంలో నిర్వహించినటువంటి సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా ముఖ్యఅతిథిగా మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై, అమ్మవార్లకు ఎత్తు బంగారం సమర్పించడం జరిగింది.అనంతరం అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, మానకొండూరు నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అమ్మవారి కృపా అందరిపై ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, మండల తాజా మాజి ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



# ధోనీ నిర్మాణంలో మహేష్‌బాబు

భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ నిర్మాతగా దక్షిణాది తారలతో సినిమాలు నిర్మించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. ధోనీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇప్పటికే 'రోర్ ఆఫ్ లయన్', 'బ్లేజ్ టు గ్లోరీ', 'ద హిడెన్ హిందూ' అనే మూడు లఘు చిత్రాలను రూపొందించారు. ధోనీ, ఆయన సతీమణి సాక్షి నిర్మాణ బాధ్యతలు వహించారు. ఇకపై భారీ స్థాయిలో సౌత్ స్టార్స్‌తో సినిమాలు చేసే ప్రయత్నాల్లో ఉన్నారు ధోనీ. ఇందులో భాగంగా తమిళ హీరో విజయ్‌తో ధోనీ ఓ చిత్రానికి అంగీకారం కుదుర్చుకున్నట్లు సమాచారం. అలాగే కన్నడలోనూ పేరున్న హీరోలతో సినిమా చేయబోతున్నారు. తెలుగులో ధోనీ నిర్మాణంలో మహేష్ బాబు నటిస్తారనే ప్రచారం జరుగుతున్నది. దీనిపై ప్రకటన రావాల్సిఉంది. మహేష్ బాబు ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమాలో నటిస్తున్నారు. ఆయనకు రాజమౌళి కాంబినేషన్‌లో మరో సినిమా ఉంది.



నటనకు ఆస్కారమున్న క్యారెక్టర్స్ చేయించాలంటే దర్శకుల మొదటి ఎంపిక సాయి పల్లవి. ఆమె ప్రతిభపై వారికంత నమ్మకం. అనేక చిత్రాలు ఈ నాయిక నట ప్రతిభను చూపించాయి. రెగ్యులర్ కమర్షియల్ హీరోయిన్లకు భిన్నంగా తన కెరీర్‌ను మలుచుకున్న సాయి పల్లవి..ప్రేక్షకుల ఆదరణతో పాటు విమర్శకుల మెప్పునూ పొందింది. ఈ క్రమంలోనే ఆమెకు స్టార్ హోదా, పలు అవార్డులు దక్కాయి. తాజాగా రెండు ఫిలింఫేర్ పురస్కారాలు అందుకుంది సాయి పల్లవి. 'లవ్ స్టోరి'

# మళ్లీ మళ్లీ ఇది రాని రోజు

చిత్రానికి ఉత్తమ నటిగా అవార్డ్ దక్కించుకున్న సాయి పల్లవి 'శ్యామ్ సింగరాయ్' సినిమాలో నటనకు విమర్శకులు మెచ్చిన ఉత్తమ నటిగా పురస్కారం గెల్చుకుంది. ఒకే వేదికపై రెండు పురస్కారాలు అందుకోవడంపై ఈ తార ఆనందాన్ని వ్యక్తం చేసింది. సాయి పల్లవి స్పందిస్తూ%ొా%'రెండు సినిమాలకు ఒకే ఏడాది పురస్కారాలు దక్కడం అరుదైన విషయం. ఈ సందర్భం నాకెంతో ప్రత్యేకం. ఇలాంటి రోజులు మళ్లీ మళ్లీ రావు. 'లవ్ స్టోరి', 'శ్యామ్ సింగరాయ్' చిత్రాల్లో గొప్ప పాత్రల్లో నటించే అవకాశం దక్కింది. ఈ తరహా క్యారెక్టర్స్‌లో నటించాలని కోరుకుంటున్నా' అని అంది.

# తునివు X వరిసు


కోలీవుడ్ స్టార్స్ అజిత్, విజయ్ సంక్రాంతి రేసుకు సన్నద్ధమవుతున్నారు. ఈ ఇద్దరు హీరోల సినిమాలు బాక్సాఫీస్ దగ్గర పోటీ పడటం ఇదే తొలిసారి కావడం విశేషం. అజిత్ హీరోగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'తునివు', విజయ్ ట్కస్టైలిష్ డ్రామా 'వరిసు' పొంగల్ రేసుకు రెడీ అవుతున్నాయి. 'తునివు' సినిమాను దర్శకుడు హెచ్ వినోద్ రూపొందిస్తున్నారు. ఇందులో అజిత్ ద్విపాత్రాభినయం చేస్తున్నట్లు సమాచారం. మంజు వారియర్ నాయికగా నటిస్తున్నది. తాజాగా ఈ సినిమా బ్యాంకాక్ షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. దీంతో చిత్రీకరణ తుది దశకు చేరుకుంది. 'వరిసు' సినిమా విషయానికొస్తే టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నిర్మిస్తున్నారు. తెలుగులో 'వారసుడు' పేరుతో తెరకెక్కిస్తున్నారు. దర్శకుడు వంశీ పైడిపల్లి ద్విభాషా చిత్రంగా రూపొందిస్తున్నారు. రష్మిక మందన్న నాయికగా నటిస్తున్నది. భారీ స్కేల్‌లో శరవేగంగా ఈ సినిమా షూటింగ్ జరుపుతున్నారు. విజయ్, అజిత్ కెరీర్‌లలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ రెండు చిత్రాల మధ్య పోటీ సినీ ప్రియుల్లో ఆసక్తి కలిగిస్తున్నది.



# తదుపరి సినిమా అదేనట..!

సెకండ్ ఇన్నింగ్స్‌లో శరవేగంగా సినిమాలు చేస్తున్నారు స్టార్ హీరో చిరంజీవి. ఇటీవలే 'గాడ్ ఫాదర్' సినిమాతో విజయాన్ని అందుకున్నారు. ఈ ఉత్సాహంలో రెండు చిత్రాల షూటింగ్స్ చేస్తున్నారు. బాబీ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాణంలో తన 154వ చిత్రంలో చిరంజీవి నటిస్తుండగా%ొా%మెహర్ రమేష్ దర్శకత్వంలో 'భోళా శంకర్' అనే మరో చిత్రాన్ని చేస్తున్నారు. ఈ రెండు చిత్రాల షూటింగ్స్ సమాంతరంగా జరుగుతున్నాయి. అయితే వీటిలో 'గాడ్ ఫాదర్' తర్వాత ఏ సినిమా ముందు తెరపైకి వస్తుందనే విషయాన్ని చిరంజీవి తాజాగా వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ%ొా% 'రెండు సినిమాల షూటింగ్స్ జరుగుతున్నా..బాబీతో చేస్తున్న సినిమానే ముందుగా విడుదల చేస్తాం. ఆ సినిమా తర్వాతే 'భోళా శంకర్' ఉంటుంది' అన్నారు. చిరంజీవి 154వ సినిమాకు 'వాల్తేర్ వీరయ్య' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. ఈ సినిమా తను నటించిన 'రౌడీ అల్లుడు' తరహాలో ఉంటుందని ఇటీవల చిరంజీవి చెప్పారు. దీపావళి పండుగ సందర్భంగా ఈ సినిమా నుంచి స్పెషల్ టీజర్‌ను విడుదల చేయబోతున్నట్లు సమాచారం.






# ఆ బాధ్యత తీసుకుంటా

బాలీవుడ్ స్టార్ కపుల్ రణ్‌బీర్ కపూర్, ఆలియా భట్ త్వరలో తల్లిదండ్రులు కాబోతున్నారు. తండ్రిగా తన బాధ్యతను నిర్వర్తించేందుకు రణ్‌బీర్ ఓ కీలక నిర్ణయం తీసుకున్నారట. ప్రస్తుతం నటిస్తున్న సినిమాలు త్వరగా పూర్తి చేసి, కొద్ది రోజుల పాటు కొత్త సినిమాలేవీ ఒప్పుకోకుండా..పుట్టబోయే బిడ్డను చూసుకోవాలని నిర్ణయించుకున్నారట. బిడ్డ బాగోగులు చూసుకునేందుకు షూటింగ్‌ల నుంచి చిన్న విరామం తీసుకుంటున్నాడు రణ్‌బీర్. అటు ఆలియా భట్ కూడా ప్రెగ్నెన్సీ వల్ల రెండు సినిమాల షూటింగ్స్ మధ్యలోనే వదిలేసింది. వీటిలో దర్శకుడు కరణ్ జోహార్ రూపొందిస్తున్న 'రాఖీ ఔర్ రాణికి ప్రేమ్ కహానీ' సినిమాతో పాటు సంజల్ లీలా భన్సాలీ 'బైజు భవరా' అనే మూవీ ఉంది. ఆలియా ఈ సినిమాలను పూర్తి చేసి వచ్చేప్పటి దాకా బిడ్డ సంరక్షణ బాధ్యతలు రణ్‌బీర్ వహిస్తాడని ఈ స్టార్స్ సన్నిహితులు తెలిపారు. రణ్‌బీర్ కపూర్ ప్రస్తుతం సందీప్ వంగా దర్శకత్వంలో 'యానిమల్' చిత్రంలో నటిస్తున్నాడు.

# 'గాడ్ ఫాదర్' అందరినీ సంతోషపెట్టాడు

హీరో చిరంజీవితో 'గాడ్ ఫాదర్' చిత్రాన్ని నిర్మించి మంచి విజయాన్ని అందుకున్నారు నిర్మాత ఎన్వీ ప్రసాద్. కొణిదెల ప్రొడక్షన్స్, సూపర్ గుడ్ ఫిలింస్ పతాకాలపై కొణిదెల సురేఖ సమర్పణలో ఆర్బీ చౌదరితో కలిసి ఆయన ఈ సినిమాను నిర్మించారు. దర్శకుడు మోహన్ రాజా తెరకెక్కించిన ఈ సినిమా దసరా పండుగకు విడుదలై ప్రేక్షకాదరణ పొందుతున్నది. ఈ సందర్భంగా నిర్మాత ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ..'మా సినిమా విడుదలైన ప్రతి చోటా మంచి విజయాన్ని సాధించింది. తెలుగు రాష్ట్రాల్లో 60 కోట్ల రూపాయల గ్రాస్ వసూలు చేసింది. బాలీవుడ్‌లో దాదాపు 10 కోట్ల రూపాయలు ఆర్జించింది. అమెరికాలో 2 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ సాధిస్తున్నది. ఓటీటీలు అందుబాటులో ఉన్న ఈ సమయంలో ఒక రీమేక్ చిత్రాన్ని చేసి మెప్పించడం సాధారణ విషయం కాదు. ఈ సినిమా విషయంలో డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ అంతా హ్యాపీ. ఇలాంటి సినిమా నెలకొకటి వస్తే డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థ బతుకుతుంది. ఇండస్ట్రీ బాగుంటుంది. చిరంజీవి గారి స్టార్‌డమ్ వల్లే ఇంత ఘన విజయం సాధ్యమైంది. నయనతార, సల్మాన్ ఖాన్, సత్యదేవ్..ఇలా ప్రతి వారు తమ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చారు'అన్నారు.






# పూర్తి కావచ్చిన షూటింగ్

తమిళంతో పాటు తెలుగులోనూ మంచి క్రేజ్ సంపాదించుకున్న నటుడు శివ కార్తికేయన్. 'డాక్టర్', 'డాన్' వంటి వరుస బ్యాక్ టు బ్యాక్ హిట్లతో తెలుగులో విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్నాడు. ఈ రెండు చిత్రాలు తెలుగులో కమర్షియల్‌గా ఘన విజయాలు సాధించాయి. ప్రస్తుతం నేరుగా తెలుగులో 'ప్రిన్స్' సినిమా చేస్తున్నాడు. 'జాతిరత్నాలు' ఫేం అనుదీప్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం షూటింగ్ పూర్తి చేసుకొని పోస్ట్ ప్రొడక్షన్ పనులలో బిజీగా ఉంది. కాగా ఈ చిత్రాన్ని ముందుగా ఆగస్టు చివరి వారంలో విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. కానీ పలు కారణాల వల్ల సినిమా వాయిదా పడింది. అప్పుడే సినిమా రిలీజ్‌ను దీపావళికి మార్చుతున్నట్లు ప్రకటించారు. అయితే తాజాగా మేకర్స్ కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేస్తూ దీపావళికి వస్తున్నట్లు కన్ఫార్మ్ చేశారు. ఈ పోస్టర్‌లో శివ కార్తికేయన్ చిన్న పిల్లలతో కలిసి అల్లరి చేస్తున్నట్లు కనిపిస్తున్నాడు. ద్విభాషా చిత్రంగా తెరకెక్కిన ఈ మూవీను శ్రీ వెంకటేశ్వరా సినిమాస్ ఎల్ఎల్‌పి, సురేష్ ప్రొడక్షన్స్, శాంతి టాకీస్ బ్యానర్‌లు సంయుక్తంగా నిర్మించాయి. శివ కార్తికేయన్‌కు జోడీగా మరియా ర్యాబోషప్క హీరోయిన్‌గా నటిస్తుంది. సత్యదేవ్ కీలకపాత్రలో నటిస్తున్నాడు. మ్యూజిక్ సెన్సేషన్ ఎస్.ఎస్ థమన్ సంగీతాన్ని అందించాడు. ఇప్పటికే చిత్రం నుండి విడుదలైన రెండు పాటలకు ప్రేక్షకుల నుండి విశేష స్పందన వచ్చింది.